ong-5_ong-5.qxd 2/25/2026 11:18 PM Page 1







## శిలాఫలకం కార్యక్రమానికి పోలీసుల ఆంక్షలు

### - దూరంగా నిలబడి చూస్తున్న ప్రజలకు సీఎం అభివాదం



**పెద్దదోర్నాల, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త**

వెలుగొండ ప్రాజెక్టు ఫీడర్ కెనాల్ ఆధునీకరణ పనుల శంకుస్థాపనకు వచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కార్యక్రమానికి పోలీసులు కఠిన భద్రతా చర్యలు అమలు చేశారు. ఈ కార్యక్రమానికి సాధారణ ప్రజలను సమీపానికి అనుమతించలేదు. భద్రతా కారణాలను చూపుతూ కార్యక్రమ ప్రాంగణానికి ప్రవేశాన్ని పోలీసులు పరిమితం చేశారు. నిర్ణయించి పాసులు ఇచ్చిన కేవలం 30, లేదా 40 మందికి మాత్రమే అనుమతించారు. సాధారణ ప్రజలను అనుమతించకపోవడంతో దూరంగా కంకరపై నిలబడి చూస్తున్న ప్రజలకు సీఎం చంద్రబాబునాయుడు అభివాదం చేశారు. అదే క్రమంలో న్యూస్ కవరేజ్‌కి వెళ్లిన మీడియా ప్రతినిధులను కూడా పోలీసులు లోపలికి అనుమతించలేదు. దీంతో ప్రజలు దూరంగా ఉన్న కంకర గుట్టలపై నిలిచి అంది అందని చూపుతో ముఖ్యమంత్రిని ఆసక్తిగా వీక్షించారు. సీఎం రాకను ప్రత్యక్షంగా చూడాలన్న ఉత్సాహంతో పెద్ద సంఖ్యలో అక్కడికి చేరుకున్న పోలీసుల నియంత్రణల కారణంగా వారు దూరం నుంచే తృప్తి పడాల్సి వచ్చింది. విలేకర్లైతే ఎండలో నిలిచి సీఎం ఫోటోల కోసం, కార్యక్రమ కవరేజ్ కోసం నిరాశ నిస్పృహ ఎదురు చూడాల్సి వచ్చింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దూరంగా ఉన్న ప్రజలను గమనించి చేతులు ఊపుతూ అభివాదం చేశారు. సీఎం సందర్శనకు అక్కడ ఉన్న ప్రజలు హర్షధ్వానాలతో స్పందించారు.

## రైజ్‌లో ప్రారంభం కానున్న ఫ్యూజన్ ఫెస్ట్ సంబరాలు

**ఒంగోలు కలెక్టరేట్, ప్రభాతవార్త**

స్థానిక వల్లూరు సమీపంలోని రైజ్ కృష్ణసాయి ప్రకాశం గ్రూప్ అఫ్ ఇన్స్టిట్యూషన్స్ నందు ఈ నెల 26 నుండి 28 వరకు మూడు రోజుల పాటు రైజ్ ఫ్యూజన్ 2026 ఫెస్ట్ ను ఘనంగా నిర్వహించనున్నట్లు కళాశాల సెక్రటరీ కరెస్పాండెంట్ శిద్దా హనుమంత రావు తెలియచేసారు. ఈ కార్యక్రమములో మొదటిరోజు 26వ తేదీన టెక్నికల్ ఫెస్ట్ నిర్వహించబడుతుంది. రాష్ట్రము లోని పలు కళాశాలల విద్యార్థిని విద్యార్థులు ఆన్లైన్ ద్వారా మరియు స్పాట్ రిజిస్ట్రేషన్ చేసుకొని పోటీలలో పాల్గొంటారని పోటీలలో ప్రతిభ కనబరిచిన వారికి అదే రోజు బహుమతి, ప్రశంసా పత్రాన్ని అందచేయడం జరుగుతుంది, అని కళాశాల డైరెక్టర్ డాక్టర్ భాస్కరరావు తెలియచేసారు. రైజ్ కళాశాల రాగ చీఫ్ అడ్వైజర్ శిద్దా ప్రవల్లిక మాట్లాడుతూ 27న ఉదయం నుండి సాయంత్రం వరకు క్రీడలు నిర్వహిస్తామని ఈ క్రీడలలో పాల్గొనేందుకు రాష్ట్రములోని పలు ఇంజనీరింగ్ కళాశాలల్లో విద్యార్థిని విద్యార్థులు ఇప్పటికే సుమారుగా 80 పైగా టీములు ఆన్లైన్ ద్వారా రిజిస్టర్ అయ్యారని, స్పాట్ రిజిస్ట్రేషన్ ద్వారా కుడా మరికొన్ని టీంలు పాల్గొంటారు. వారికి కళాశాలలోనే వసతి సౌకర్యాన్ని కల్పించామని, క్రీడలలో ప్రతిభ కనబర్చిన వారికీ, మరుసటి రోజున ఫైనల్ రౌండ్ నిర్వహించి గెలుపొందిన వారికీ బహుమతితో పాటు మెమెంటో అందచేయబడుతుంది. ఆఖరి రోజు 28 వ తేదీ సాయంత్రం 6.00 గంటలకున ప్రముఖ సినీ గాయని మంగ్లీ ప్రోగ్రాం నిర్వహించ బడుతుంది. ఈ కార్యక్రమానికి ఇతరులకు రిజిస్ట్రేషన్ కూపన్ ద్వారా ప్రవేశము కల్పించబడింది అని తెలియచేసారు. ఈ కార్యక్రమములో వైస్ చైర్మన్ శిద్దా సూర్య ప్రకాశంరావు, చైర్మన్ ఇస్కాల రంగమన్నార్, ప్రిన్సిపాల్ సుబ్రహ్మణ్యం, కన్వీనర్ లు, వివిధ విభాగాధి పతులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొంటారు.

## రోడ్డు భద్రతపై విద్యార్థుల అవగాహన ర్యాలీ




**ఉలవపాడు, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త**

ఉలవపాడు పోలీసుల ఆధ్వర్యంలో శ్రీ సాయి ఒలంపియాడ్ స్కూల్ విద్యార్థులు రోడ్డు భద్రత పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ ధరించకపోవడం వల్ల జరిగే అనర్థాలు, ప్రాణం కోల్పోవడం వల్ల తల్లిదండ్రులు పడే బాధ మరియు ప్రయాణ సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలు అనే అంశంపై విద్యార్థులు నాటకం రూపంలో ప్రజలకు అర్థమయ్యే విధంగా ప్రదర్శించారు. అదేవిధంగా సాంస్కృతిక కార్యక్రమాలతో ఆకట్టుకున్నారు. విద్యార్థుల ప్రదర్శనపై గ్రామస్తులు అభినందనలు తెలియజేశారు.


### రోటరీ క్లబ్ ఆఫ్ పంగులూరు వారు స్మశాన వాటికలో సిమెంట్ బెంచీలు ప్రారంభం



**జె. పంగులూరు ఫిబ్రవరి 25 ప్రభాతవార్త**

రోటరీ క్లబ్ ఆఫ్ పంగులూరు వారు రోటరీ క్లబ్ అధ్యక్షుడు బత్తుల వీరనారాయణ, క్లబ్ కమిటీ నెంబర్ల సమిష్టి సౌజన్యంతో గ్రామ శ్మశాన వాటికలో (గ్రే యార్డ్) 8 సిమెంట్ బెంచ్‌లను బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా రోటరీ అధ్యక్షులు బత్తుల వీరనారాయణ మాట్లాడుతూ స్మశాన వాటికలో పెద్దలు, పెద్దవారైన వారు ఎప్పుడూ కర్మలకు వచ్చేవారు కూర్చోవడానికి వీలు లేకపోవడంతో వారు అసౌకర్యానికి గురవుతున్నారని కమిటీ సభ్యులతో చర్చించి 8 సిమెంట్ బెంచ్ లను ఏర్పాటు చేద్దామని ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. రోటరీ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ బత్తుల వీరనారాయణ, రాయని రామారావు, చిలుకూరి వీరరాఘవయ్య, గుర్రం ఆంజనేయులు, పోతిన ప్రసాద్ మరియు చిలుకూరి సాంబశివరావు సిమెంట్ బెంచీలను సమకూర్చారు. కార్యక్రమంలో అధ్యక్షులు డాక్టర్ బత్తుల వీరనారాయణ, కార్యదర్శి రాయని రామారావు, వైద్య శిబిరం ఇంచార్జి ఆర్‌టిఎన్ సిహెచ్ వీరరాఘవయ్య, పోతిన ప్రసాద్, ఇమ్మడిశెట్టి సుబ్బారావు, జాగర్లమూడి సుబ్బారావు, గుర్రం ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## జీ తెలుగులో మన శంకర వరప్రసాద్‌గారు సినిమా




**ఒంగోలు, 25 ఫిబ్రవరి, ప్రభాతార్త**

మెగాస్టార్ చిరంజీవి ప్రధాన పాత్రలో నటించిన సంక్రాంతి బ్లాక్‌బస్టర్ మన శంకర వరప్రసాద్ గారు మళ్లీ ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేయనుంది. హిట్ మేకర్ అనిల్ రావిపూడి దర్శకత్వం వహించిన ఈ హైఆక్షన్ కామెడీ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ థియేట్రికల్ రన్‌లో భారీ వసూళ్లు సాధించి, విస్తృత ప్రశంసలు అందుకుంది. మన శంకర వరప్రసాద్ గారు గ్రాండ్ వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్‌గా ఫిబ్రవరి 28, శనివారం సాయంత్రం 5:30 గంటలకు, మీ జీ తెలుగులో.. తప్పక చూడండి! ఈ ఏడాది సంక్రాంతి బ్లాక్బస్టర్గా నిలిచిన మన శంకర వరప్రసాద్ గారు ఫిబ్రవరి 11 నుంచి డిజిటల్ ప్లాట్‌ఫాం జీ5(స్ట్రీమ్5) వేదికగా స్ట్రీమింగ్ అవుతోంది. షైన్ స్క్రీన్స్, గోల్డ్ బాక్స్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్లపై సాహు గరపాటి, సుష్మితా కొణిదెల సంయుక్తంగా ఈ సినిమాని నిర్మించారు. మెగాస్టార్ చిరంజీవి శంకర వరప్రసాద్ పాత్రలో కనిపించగా, నయనతార, వెంకటేష్ దగ్గుబాటి, కెథరిన్ ట్రెసా, సచిన్ ఖేడేకర్ తదితరులు కీలక పాత్రల్లో నటించారు. భీమ్స్ సెసిరోలియో సంగీతం, సమీర్ రెడ్డి ఛాయాగ్రహణం, తమ్మిరాజు ఎడిటింగ్‌తో ఈ సినిమా మరింత ఆకర్షణీయంగా మారింది. హృదయస్పర్శక కుటుంబ భావాలు, నవ్వులు పూయించే కామెడీ, థ్రిల్లింగ్ యాక్షన్ సీక్వెన్స్‌లు, ఆత్మీయ ప్రదర్శనలతో అన్ని వయసుల ప్రేక్షకులకు పూర్తి ఎంటర్‌టైన్‌మెంట్ ప్యాకేజీగా నిలిచింది. డిజిటల్ వేదికపై కూడా సెన్సేషన్ సృష్టించిన ఈ చిత్రం జీ5లో సంచలనాత్మకంగా 500 మిలియన్ స్ట్రీమింగ్ నిమిషాలను సాధించి ప్రేక్షకాదరణను మరింతగా చాటుకుంది. మెగా ఫ్యామిలీ ఎంటర్‌టైన్‌మెంట్ మన శంకర వరప్రసాద్ గారు సినిమాని జీ5, జీ తెలుగు వేదికగా మీరూ తప్పకుండా చూసేయండి.

## మండల స్థాయి ప్రతిభా పరీక్షలు



**ఉలవపాడు, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త**

మండలంలోని కరేడు ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు మండల విద్యాశాఖ సహకారంతో కరేడు కాంప్లెక్స్ చైర్మన్ ఆధ్వర్యంలో మండలంలోని అన్ని పాఠశాలలలో ఐదవ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు మండల స్థాయి ప్రతిభా పరీక్షను నిర్వహించారు. ఈ పరీక్షకు మండలంలోని అన్ని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల నుండి ముగ్గురు విద్యార్థులు చొప్పున హాజర య్యారు. మొదటి పది స్థానాలలో నిలిచిన వివిధ పాఠ శాలలకు చెందిన విద్యార్థులను అభినందించి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేసిన మండలంలోని ఇతర ఉపాధ్యాయులు, సిఆర్‌ఎంటిలకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి శ్రీనివాసులు ధన్యవాదాలు తెలిపారు.

ప్రకాశం
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త



## పలు కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే దామచర్ల

**ఒంగోలు, ప్రభాతవార్త**



ఒంగోలు నగరంలో నిర్వహించిన పలు కార్యక్రమాల్లో ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ పాల్గొన్నారు. నగరంలోని రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ఫంక్షన్ హాల్ నందు ఊతకొల్లు శ్రీనివాసరావు కుమారుని వివాహ కార్యక్రమంలో పాల్గొన్నారు. అదే విధంగా విష్ణు ప్రియా ఫంక్షన్ హాల్ నందు అప్పల కుమారస్వామి కుమారుని వివాహ వేడుకలో పాల్గొన్నారు. పేర్నమిట్టలోని కైలా వెంకటేశ్వర్లు కుమారుని వివాహ వేడుకలో పాల్గొన్నారు.

# వెలుగొండ పూర్తి నా ధ్యేయం

- జూలైలో జాతికి అంకితం చేస్తాం సీఎం నారా చంద్రబాబునాయుడు
- మార్కాపురం పర్యటనలో కీలక ప్రకటనలు
- జిల్లా కార్యాలయాలకు రూ.50 కోట్లు నిధులు మంజూరు







**మార్కాపురం, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త**

మార్కాపురం జిల్లాలో బుధవారం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. ముందుగా వెలుగొండ ప్రాజెక్టుకు కీలకమైన ఫీడర్ కెనాల్ మరమ్మత్తుల పనులకు రూ.456 కోట్లతో దోర్నాల మండలం గంటవానిపల్లి వద్ద శంకుస్థాపన చేశారు. మార్కాపురం పట్టణంలోని తర్లుపాడు రోడ్డుపై సాయి బాలాజీ స్కూల్ ఎదుట ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రసంగించిన సీఎం వెలుగొండ పూర్తి చేయడం నా బాధ్యత అని, వెలుగొండ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసింది నేనే అని, ఈ ఏడాది జూలై నాటికి ప్రాజెక్టును పూర్తి చేసి జాతికి అంకితం చేస్తామని స్పష్టం చేశారు. 2019 ఎన్నికల్లో వెలుగొండ పరిధిలోని నియోజకవర్గాల్లో తెలుగుదేశం పార్టీ గెలవలేదని, కానీ గత ఎన్నికల్లో ప్రజలు మళ్లీ విశ్వాసం ఉంచారని పేర్కొన్నారు. రాబోయే ఎన్నికల్లో కుల, మత భేదాలు లేకుండా అన్ని నియోజకవర్గాల్లో తెలుగుదేశం పార్టీకి మద్దతు ఇవ్వాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

**మార్కాపురం నూతన జిల్లాకు రూ.50 కోట్లు మంజూరు :**

కొత్తగా ఏర్పడిన మార్కాపురం జిల్లా కార్యాలయాల ఏర్పాటుకు తక్షణమే రూ.50 కోట్లను మంజూరు చేస్తున్నట్లు ప్రకటించడంతో సభా ప్రాంగణం హర్షధ్వానాలతో మార్మోగింది.

**ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డి వినతులు :**

సభలో ప్రసంగించిన స్థానిక **శాసనసభ్యులు** కందుల నారాయణ రెడ్డి మాట్లాడుతూ ఈ ప్రాంత ప్రజలు ఎప్పటికీ ముఖ్యమంత్రికి రుణపడి ఉంటారని తెలిపారు. మార్కాపురం చెరువును ట్యాంక్ బండ్‌గా అభివృద్ధి చేయడానికి రూ.25 కోట్లు మంజూరు చేయాలని అభ్యర్థించారు. మార్కాపురం-తర్లపాడు రోడ్డును నాలుగు లైన్ల రోడ్డుగా అభివృద్ధి చేయడానికి రూ.15 కోట్లు అవసరమని కోరారు. మిర్చి రైతుల కోసం మార్కాపురంలో మినీ మిర్చి యార్డు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. పొదిలి మండలాన్ని వెలుగొండ ప్రాజెక్టు ఆయకట్టు పరిధిలోకి చేర్చాలని కోరారు. గ్రామాల్లో సీసీ రోడ్ల నిర్మాణానికి రూ.76 కోట్లు మంజూరు చేయాలని అభ్యర్థించారు.

**ప్రముఖుల హాజరు.. జన సందోహంతో కిటకిటలాడిన సభ :**

ఈ సభకు రాష్ట్ర మంత్రులు గొట్టిపాటి రవికుమార్, నిమ్మల రామానాయుడు, డోలా బాల వీరాంజనేయ స్వామి, ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాస్ రెడ్డి, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ రావు, కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుమల అశోక్ రెడ్డి, కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు, సంతనూతలపాడు ఎమ్మెల్యే బిఎన్ విజయ్ కుమార్, మాజీ మంత్రి దేవినేని ఉమా మహేశ్వరరావు తదితరులు హాజరయ్యారు. సభా ప్రాంగణం మహిళలు, యువత, రైతులతో నిండిపోవడంతోపాటు బయట కూడా వేలాది మంది ప్రజలు వేచిచూశారు. అంచనాలకు మించి భారీ జనసందోహంతో సభ విజయవంతమైంది. మొత్తం మీద మార్కాపురం సభ అభివృద్ధి హామీలకు వేదికగా నిలిచి, రాజకీయంగా కూడా కీలక సంకేతాలు ఇచ్చిన సమావేశంగా నిలిచింది.

## ఆదర్శ కమ్యూనిస్టు న్యాయవాది ముదివర్తి

### - ముదివర్తి రాఘవరావు సంతాప సభలో పలువురు వక్తలు

**ఒంగోలు, ప్రభాతవార్త**




ఆదర్శ కమ్యూనిస్టు న్యాయవాది ముదివర్తి రాఘవరావు అని పలువురు వక్తలు అన్నారు. సీపీఐ సీనియర్ నాయకులు, ప్రముఖ న్యాయవాది దిశాఖపట్నం కోఆపరేటివ్ బ్యాంకు మాజీ వైస్ చైర్మన్ ముదివర్తి రాఘవరావు సంతాప సభ ఒంగోలులోని మల్లయ్య లింగం భవనంలో బుధవారం నిర్వహించారు. సభకు సీపీఐ సీనియర్ నాయకులు ఉప్పుటూరి ప్రకాష్‌రావు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ముందుగా ముదివర్తి రాఘవరావు చిత్రపటానికి సీపీఐ రాష్ట్ర నాయకులు, ఏపీ ప్రజా నాట్యమండలి రాష్ట్ర గౌరవ అధ్యక్షులు నల్లూరి వెంకటేశ్వర్లు(అన్న), సీపీఐ ప్రకాశం జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ తో పాటుగా పలువురు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నల్లూరి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కష్టపడిన వారికి ఉన్నత శిఖరాలలో ఉండడంతో పాటుగా, సమాజంలో మంచి గౌరవం దక్కుతుందని చెప్పడానికి కామ్రేడ్ ముదివర్తి రాఘవరావు గొప్ప ఉదాహరణ అన్నారు. అతను జీవించినంత కాలం కమ్యూనిస్టుగా ఉండడం గొప్ప విశేషం అన్నారు. సీపీఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ, ఉప్పుటూరి ప్రకాష్‌రావు, ఒగోలు నియోజకవర్గం సమన్వయకర్త చుండు బాబు, సీఐటీయు నాయకులు దామా శ్రీనివాసరావు, డీహెచ్‌పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కరవది సుబ్బారావు, ఏఐబీఏ నాయకులు రాజీవ్ రత్న, టీడీపీఎఫ్ బ్యాంకు చైర్మన్, ప్రముఖ న్యాయవాది పోతినేని వెంకటేశ్వర్లు, ప్రకాశం జిల్లా బ్యాంకు రిటైరీస్ ప్రధాన కార్యదర్శి పీకే రాజేశ్వరరావు, ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కే.వీరారెడ్డి, సీపీఐ సీనియర్ నాయకులు ఎస్‌డీ సర్దార్, రిటైర్డ్ ఎల్ఐసీ డెవలప్‌మెంట్ ఆఫీసర్ బోడపాటి వెంకట సుబ్బారావులు మాట్లాడారు. ఈ సంతాప సభలో సీపీఐ ఒంగోలు నగర కార్యదర్శి శ్రీరామ్ శ్రీనివాసులు, సరోజ సేవా ఫౌండేషన్ చైర్మన్ చిడిపోతూ వెంకటేశ్వర్లు, వి.సింగయ్య, బీఎస్ఎన్ఎల్ నాయకులు రామలింగం, రావూఫ్, పలు ప్రజా సంఘాల నాయకులు, న్యాయవాదులు, సీపీఐ నాయకులు పాల్గొన్నారు.

## అంగన్వాడీల వేతనాలు పెంచే వరకు పోరాటం ఆగదు

**ఒంగోలు కలెక్టరేట్, ప్రభాతవార్త**

అంగన్వాడీల వేతనాలు పెంచేంతవరకు పోరాటాన్ని కొనసాగించాలని ఎపి అంగన్వాడీ వర్కర్స్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) ప్రకాశంజిల్లా ప్రధానకార్యదర్శి ఈదర అన్నపూర్ణ అంగన్వాడీలకు పిలుపునిచ్చారు. అంగన్వాడీల వేతనాల పెంచాలని, ఫ్రీస్కూల్ బలోపేతం చేయాలని రాష్ట్రవ్యాప్త పిలుపు మేరకు జిల్లా కలెక్టరేట్ వద్ద రిలే నిరహారదీక్షలను ఆమె ప్రారంభించారు. ఒంగోలు, ఉలవపాడు, కందుకూరు ప్రాజెక్టుల నుండి 15 మంది రిలే నిరహారదీక్షలు చేసారు. వారికి సంఘీబావంగా 200మంది అంగన్వాడీలు పాల్గొన్నారు. ఈ రిలే నిరహారదీక్షలలో అన్నపూర్ణ మాట్లాడుతూ అంగన్వాడీలు వేతనాల పెంచాలని 42 రోజులు సమ్మెలో నాటి ప్రతిపక్షనేత, నేటి ముఖ్యమంత్రి ప్రభుత్వం వచ్చిన వెంటనే వేతనాలు పెంచుతామని చేసిన వాగ్ధానాన్ని వమ్ముచేసారన్నారు. ప్రభుత్వం ఏర్పడి 2 సంవత్సరాలు కావస్తున్నా 2 బడ్జెట్లు పెట్టినా నేటికి అంగన్వాడీల వేతనాల ఊసే ఎత్తకపోవడం మహిళలను నిలువునా మోసగించడమేనన్నారు .అమలుచేయడంలేదన్నారు. గ్రాట్యుటి అసలు లక్ష్యాలకు ప్రభుత్వ జీఓ తూట్లుపొడిచిందన్నారు. రోజు రోజకి ఫ్రీస్కూల్స్ ను నిర్వీర్యంచేస్తుందన్నారు. అంగన్వాడీ వేతనాలు



పెంచి బడ్జెటులో తగిన నిధులు కేటాయించాలన్నారు. సిఐటియు జిల్లా ప్రధానకార్యదర్శి యం. రమేష్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బడ్జెట్ లో తగిన నిధులు కేటాయించకుండా ఐసిడియస్ ను నిర్వీర్యం చేస్తున్నారన్నారు. యఫ్. ఆర్. యస్. యాఫ్ తో లబ్ధిదారులును తగ్గిస్తున్నారు. బడ్జెట్ లో నిధులు పెంచి ఫ్రీ స్కూల్ పిల్లలందరికి తల్లికి వంధనం అమలు చేయాలన్నారు. అంగన్వాడీలందరిని పర్మినెంట్ చేసేంతవరకు వేతనాలతో సంబందంలేకుండా ప్రభుత్వ సంక్షేమపధకాలను అందరికి అమలుచేయాలన్నారు. శ్రామిక మహిళా జిల్లా కన్వినర్ పి. కల్పన మాట్లాడుతూ అంగన్వాడీలకు మే నెలంతా వేసవి సెలవు ఇవ్వాలని అన్నారు. వేతనంతో కూడిన మెడికల్ లీవ్ ఇవ్వాలన్నారు. అంగన్వాడీలకు పి.యఫ్., ఇ. యస్. ఐ. ను అమలుచేయాలని అన్నారు. సిఐటియు జిల్లానాయకులు జి. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రభుత్వం జీతాలు పెంచకుంటే తగిన మూల్యం చెల్లించాల్సి వస్తుందన్నారు. ఈ రిలే నిరహారదీక్షలలో సిఐటియు జిల్లాకార్యదర్శి జి. రమేష్, అంగన్వాడీ

## వైకాపా విధ్వంసంతో వ్యవస్థలన్నీ నిర్వీర్యం ..

# అభివృద్ధి, సంక్షేమంతో అభివృద్ధికి బాటలు.. సిఎం చంద్రబాబునాయుడు

**మార్కాపురం, ప్రభాతవార్త**



ఐదేళ్ల వైకాపా విధ్వంస పాలనతో నిర్వీరమైన వ్యవస్థలన్నింటినీ చక్కదిద్య ప్రయత్నం చేస్తున్నామన్నామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర అభివృద్ధికి కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందన్నారు. స్వచ్ఛ స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాల ద్వారా సంపద సృష్టించేందుకు ప్రణాళికలు రూపొందించమన్నారు. జిల్లా సమగ్రాభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. అన్ని రంగాల్లో వెనుకబడిన మార్కాపురం జిల్లా అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు మార్కాపురం జిల్లాను ఇచ్చి మాట నిలుపుకున్నామన్నారు. ఈ వాగ్దానం చేసిన చిత్తశుద్ధితో అమలు చేసే సంకల్పం కూటమి కూటమి ప్రభుత్వానికే ఉందన్నారు. జిల్లా కలెక్టర్ పి రాజబాబు మాట్లాడుతూ పశ్చిమ ప్రాంత ప్రజల ఆకాంక్షలను ప్రభుత్వం నెరవేర్చిందని. అభివృద్ధి కూడా ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. మార్కాపురం జిల్లా అభివృద్ధికి నిర్దేశించుకున్న లక్ష్యాలను పూర్తిచేసేందుకు జిల్లా యంత్రాంగం కృషి చేస్తుందన్నారు. ఒంగోలు పార్లమెంట్ సభ్యులు శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ హార్టికల్చర్ హబ్ వల్ల పశ్చిమ ప్రజల జీవి జీవితాల్లో వెలుగులు రానున్నాయన్నారు. ఎం ఓ యు ఒప్పందం ద్వారా 20 లక్షల మంది యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు లభించను న్నాయన్నారు. జల జీవన మిషన్ ద్వారా ప్రతి ఇంటికి కృష్ణా జలాలు అందించడమే ప్రభుత్వ ధ్యేయంగా పనిచేస్తుందన్నారు. మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ మార్కాపురం జిల్లా ప్రదాత ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పశ్చిమ ప్రాంత ప్రజల హృదయాలు దైవంగా నిలిచారన్నారు. జిల్లా సాధన, వెలుగొండ పూర్తి చేయడం ద్వారా ప్రజల ఆకాంక్షలు నెరవేరుతాయన్నారు. వెలిగొండ ప్రాజెక్టు రెండవ టన్నెల్ వ్యాసార్ధము 9.5 కు పెంచేందుకు అలుపెరగని పోరాటం చేశానన్నారు. మార్కాపురం జిల్లా కేంద్రంగా ప్రకటించాలని గత ప్రభుత్వ హయాంలో ఎన్నో ఉద్యమాలు చేయడం జరిగిందన్నారు. సార్వత్రిక ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మార్కాపురం జిల్లాను ఇచ్చి ఈ ప్రాంత ప్రజల ఆకాంక్షలను నెరవేర్చా రన్నారు. రాయలసీమ జిల్లాలతో పాటు మార్కాపురం జిల్లా హార్టికల్చర్ హబ్ హబ్బు ద్వారా పశ్చిమ ప్రాంత ప్రజల ఆర్థిక పరిస్థితులు మెరుగు కానున్నాయన్నారు. మార్కాపురం చెరువు కట్టను ట్యాంక్ బండ్ మార్చాలని, మార్కాపురం నుంచి తర్లపాడు వరకు డబల్ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని, మార్కాపురం జిల్లా కేంద్రంగా మిర్చి యార్డ్ ఏర్పాటు చేయాలని, పొదిలి పెద్ద చెరువు భూములను వెలుగొండ ప్రాజెక్టు ఆయకట్టుకింద చేర్చాలని ఎమ్మెల్యే కందుల నారాయ ణరెడ్డి ముఖ్యమంత్రి చంద్రబాబు ను అభ్యర్థించారు. గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి మాట్లాడుతూ వెలిగొండ ప్రాజెక్టును పూర్తి చేయడమే కూటమి ధ్యేయమని, ఈ ఏడాదిలోనే వెలిగొండ జలాలతో పశ్చిమ ప్రాంతం సస్యశ్యామలం కానుందన న్నారు. వేసవి కాలంలో గుక్కెడు మంచినీటి కోసం పరుగులు తీసే పశ్చిమ ప్రాంత ప్రజల కష్టాలు త్వరలో తీరనున్నాయన్నారు. కనిగిరి ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వ సైకో పాలనతో అస్తవ్యస్తానికి గురైన ప్రజలకు సుపరిపాలన అందించడం జరుగు తుందన్నారు. ట్రిబుల్ ఐటీ కళాశాలను త్వరలో కనిగిరి ప్రాంతంలో ఏర్పాటు ఏర్పాటు చేస్తామని మంత్రి లోకేష్‌హామీ ఇచ్చారన్నారు. వెలిగొండ జలాలతో పశ్చిమ ప్రాంతం సస్యశ్యామలం కానుందన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ పులి శ్రీనివాసులు, జిల్లా అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

6_6.qxd 2/25/2026 11:59 PM Page 1



# అందరూ ఉన్నా అనాధలే..

- కడుపున పుట్టిన వారు మరణించిన.. తీరు మారదు
- బల్లికురవ బస్ స్టేషన్‌లో యాచకురాలు మృతి
- సర్పంచ్ చొరవతో అంత్యక్రియలు



**బల్లికురవ, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త**

సంచార జాతులు, యాచకుల కుటుంబాలకు చెందిన వారు, దుర్వ్యసనాలకు బానిసలై, అందరూ ఉన్నా అనాధలుగా దిక్కులేని చావు చస్తున్నారు. చుట్టూ ఉన్న కుటుంబ సభ్యులు సైతం మరణించిన వారి పక్కనే ఉంటూ మద్యం తాగుతూ కింద మీద దొర్లుతుంటారు. బల్లికురవ బస్ స్టేషన్‌ను నివాసంగా మార్చుకుని వలపర్లకు చెందిన బుడబుక్కల యాచకుల కుటుంబం గత కొంత కాలంగా ఇక్కడే స్థిర నివాసం ఏర్పాటు చేసుకున్నారు. వీరంతా పగటిపూట ప్లాస్టిక్ సీసాలు ఇతర సామాగ్రి ఏరుకోవడం, పందులు కాయటం, వాటిని అమ్ముకొని కడుపునిండా మద్యం తాగటం ఆనవాయితీ. దీనికి తోడు పందులను పక్కలో వేసుకుని పడుకుంటారు. ఈ క్రమంలో ఒక మహిళ గత కొంత కాలంగా తీవ్ర అనారోగ్యం భారిన పడి గత రాత్రి మరణించింది. ఆ రాత్రి నుండి బుధవారం వరకు బస్ స్టేషన్‌లోనే శవం ఉంది. ఆ శవంతోటి వీరంతా సహవాసం చేస్తూ, మద్యం సేవిస్తూ కాలం గడుపుతున్నారు. ఈ క్రమంలో బల్లికురవ సర్పంచ్ పందిరి అంజిబాబు మహిళ మరణ వార్త తెలుసుకొని స్పందించారు. తక్షణం పంచాయతీ సిబ్బంది ఆధ్వర్యంలో మహిళ మృతదేహాన్ని స్మశాన వాటికకు చేర్చి అంత్యక్రియలు నిర్వహించారు. పంచాయతీ కార్యదర్శి సుబ్రహ్మణ్యం, పోలీసు సిబ్బంది నాగార్జున, తదితరులు ఈ కార్యక్రమంలో పాలుపంచుకున్నారు.

## చంద్రబాబు సంక్షేమ పథకాలు ఇవ్వలేక డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారు

- మాజీ ఎమ్మెల్యే కదిరి



**సీఎస్‌పురం, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త**

చంద్రబాబు సంక్షేమ పథకాలు ఇవ్వలేక డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని కదిరి బాబురావు అన్నారు.బుధవారం శీలంవారిపల్లి గ్రామంలోని ఆయన కార్యాలయంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బాబురావు మాట్లాడుతూ ఎన్నికలకు ముందు కూటమి నాయకులు ప్రతి మహిళకు నీకు రూ.18 వేలు నీకు రూ.18వేలు, నీకు రూ.15వేలు, అని చెప్పి ఇప్పుడు ప్రజల్లో ధైర్యంగా తిరగలేక ముఖం చాటేస్తు డైవర్షన్ పాలిటిక్స చేస్తున్నారని అన్నారు. కూటమి ప్రభుత్వం అన్ని విధాలుగా రైతులను మోసం చేస్తుందన్నారు. రైతులకు యూరియా ఇవ్వలేని దుస్థితిలో చంద్రబాబు ఉన్నారని అన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు పుష్కలంగా ఎరువులు, విత్తనాలు అందించారన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలనలో అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలు గడప వద్దకే చేర్చామని గ్రామాల్లో ప్రజలు మాకు ఒక పెన్షన్ తప్ప మరే పథకం రావడం లేదని మా వద్దకు వచ్చి విలపిస్తున్నారన్నారు. రాష్ట్రంలో చంద్రబాబు చేసిన అభివృద్ధి 24 గంటలు మద్యం అందుబాటులో ఉండడం, డోర్ డెలివరి చేయడం తప్ప మరే హామీ నెరవేర్చలేదని అన్నారు. కూటమి పాలనలో పథకాలు అందక నిరుపేదలు అలమటిస్తున్నారన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి లాంటి మంచి నాయకుడిని ఎందుకు గెలిపించుకోలేకపోయామా అని ఈ రాష్ట్ర ప్రజలు బాధపడుతున్నారు. కూటమి ప్రభుత్వంలో నిరుద్యోగులకు ఎన్ని ఉద్యోగాలు ఇచ్చారో దమ్ముంటే గ్రామ, వార్డు సచివాలయాలలో జాబితా ప్రచురించాలని డిమాండ్ చేశారు.జగన్‌మోహన్‌రెడ్డి 17 మెడికల్ కళాశాలలు తీసుకొచ్చి పేద విద్యార్థులను డాక్టర్లను చేయాలని చూస్తే, వాటిని ప్రైవేటు పరం చేసి లబ్దిపొందాలని చూసిన దుర్మార్గుడు చంద్రబాబు అని అన్నారు. పవిత్రమైన తిరుమల శ్రీవారి లడ్డును కూడా చంద్రబాబు, పవన్ కళ్యాణ్, తమ స్వార్థ రాజకీయాల కోసం వాడుకున్నారు. వచ్చే ఎన్నికల్లో తిరిగి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి కావడం ఖాయం. జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అవ్వడం తథ్యం అన్నారు.ఈ కార్యక్రమంలో ఇరగని చలపతిరావు,మాజీ ఎంపీటీసీలు మునగల నారాయణరెడ్డి, మూరం కాశిరెడ్డి,సర్పంచ్ షేక్ బుజ్జి, మస్తాన్‌రెడ్డి, నున్నా నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## సీఎంను కలిసిన జిల్లా గ్రంధాలయ చైర్మన్ ముప్పవరపు సుచిత్ర



**నాగులుప్పలపాడు, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త**

రాష్ట్రముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు మార్కాపురం విచ్చేసిన సందర్భంగా హెలిపాడ్ వద్ద సీఎంను ప్రకాశం జిల్లా గ్రంధాలయ చైర్మన్ ముప్పవరపు సుచిత్ర వీరయ్య చౌదరి మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు.

# సున్నపు లోడు లారీ బోల్తా...


- డ్రైవర్‌కు గాయాలు



**బల్లికురవ, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త**

అద్దంకి నార్కట్‌పల్లి రాష్ట్రీయ రహదారిపై బుధవారం మండలంలోని కొప్పెరపాడు వద్ద పిడుగురాళ్ల నుండి ఒంగోలు వెళ్తున్న సున్నపు బస్తాల లారీ బోల్తా పడింది. ఈ ప్రమాదంలో డ్రైవర్ పక్కనే ఉన్న బురద నీటిలో దూకటంతో స్వల్ప గాయాలతో బయటపడ్డాడు.

# బోధన సామాగ్రి పంపిణీ



**బల్లికురవ, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త**

అక్షర ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో బుధవారం అభ్యాసకులకు బోధనా సామాగ్రి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఈనెల 28వ తేదీన మాదిరి పరీక్ష నిర్వహించడం జరుగుతుందని ఉల్లాస్ కన్వీనర్ టి.శ్రీనివాసరావు తెలియజేశారు. పరీక్ష చదవడం 50 మార్కులకు, రాయటం 50 మార్కులకు, గణితం 50 మార్కులకు కేటాయించడం జరిగిందన్నారు. ఫైనల్ పరీక్ష మార్చి నెల 29వ తేదీన నిర్వహించడం జరుగుతుందని ఆయన అభ్యాసకులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఏవో పాండురంగారావు, కార్యాలయ సిబ్బంది, అభ్యాసకులు పాల్గొన్నారు.

# సెకనులో తప్పిన జేసీబీ పెను ప్రమాదం




**యర్రగొండపాలెం ఫిబ్రవరి 25, ప్రభాతవార్త**

యర్రగొండపాలెం సమీపంలోని వినుకొండ రోడ్డు పీహెచ్‌సీ పెట్రోల్ బంకు వద్ద ఊహించని సంఘటన చోటుచేసుకుంది.ఓ భారీ చెట్టును జేసీబీతో తొలుస్తుండగా పట్టుతప్పి బోల్తాపడిన ఘటనతో పెను ప్రమాదం తప్పింది. యర్రగొండపాలెం పట్టణంలో పెను ప్రమాదం తప్పిందనే చెప్పాలి. జేసీబీతో భారీ వృక్షాన్ని తొలగిస్తున్న సమయంలో పట్టు తప్పిన జేసీబీ తిరిగి కిందపడిపోయింది. పెట్రోలు బంకు పక్కనే ఉండడం జేసీబీ బంకు దగ్గరగా పడిపోవడంతో పెను ప్రమాదం తప్పినట్లు అయింది. యర్రగొండపాలెం పట్టణంలో వినుకొండ రోడ్డు హిందూ స్మశాన వాటిక ఎదురుగా ఉన్న పెట్రోల్ బంకు దగ్గర భారీ వృక్షాలు ఉండడంతో అక్కడి ఆ భారీ వృక్షాలను తొలగించే క్రమంలో కొన్ని వృక్షాలను కూలీల ద్వారా తొలగించినప్పటికి ఓ వృక్షం కూలీల ద్వారా సాధ్యపడకపోవడంతో జేసీబీ ద్వారా తొలగించే కార్యక్రమం చేపట్టారు. అయితే జేసీబీ ద్వారా తొలగించే క్రమంలో జేసీబీ పట్టు తప్పడంతో బండి ఒక్కఉదుటన ఎగిరి నేల మీద తిరిగి పడిపోయినట్లు చెబుతున్నారు. అయితే అక్కడే పనులు నిర్వహిస్తున్న కూలీలు, పక్కనే ఉన్న పెట్రోల్ బంకు సిబ్బంది భయపడి పరిసరాలనుంచి పారిపోయారు. జేసీబీ ఇటు కూలీల మీద పడిన అటు పెట్రోల్ సిబ్బంది మీద పడిన భారీ ప్రాణనష్టం జరిగి ఉండేదని ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నమాట. ఏదీ ఏమైన ఒక్క సెకనులో పెను ప్రమాదం తప్పిపోయిందని తెలుస్తోంది.



## సీఎంను కలిసి పశ్చిమ ప్రాంత ప్రజల ఫిర్యాదుల వేదికలో అర్జీ అందించిన డాక్టర్ ఇస్మాయిల్



**యర్రగొండపాలెం, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త**

యర్రగొండపాలెం నియోజకవర్గంలోని వెలిగొండ ప్రాజెక్టులో ఫీడర్ కాలువ లైనింగ్ పనుల శంకుస్థాపనకు విచ్చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుతో యర్రగొండపాలెం ముస్లిం యూత్ సొసైటీ అధ్యక్షులు షేక్ ఇస్మాయిల్‌కు తన స్వచ్ఛంద సంస్థ తరుపున కలిసే అవకాశం వచ్చింది. మార్కాపురం జిల్లా ఏర్పాటు అయ్యాక తొలిసారిగా జిల్లాపర్యటనకు వచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కు ఘన స్వాగతం లభించిన విషయం తెలిసిందే. హెలిప్యాడ్ వద్ద ముఖ్యమంత్రితో కలిసిన ఇస్మాయిల్ పశ్చిమ ప్రాంతంలోని పేద ముస్లిం పిల్లల కోసం యర్రగొండపాలెంలో ఉర్దూ రెసిడెన్షియల్ స్కూల్ ఆవశ్యకత కోసం వివరించారు. అక్కడే ముఖ్యమంత్రి హెలిప్యాడ్ పరిసరాలలో అధికారులు ఏర్పాటు చేసిన పశ్చిమ ప్రాంత ప్రజల ఫిర్యాదుల వేదికలో అర్జీని అందించారు.

# ఆంధ్రకేసరి విశ్వవిద్యాలయ నిర్మాణానికి బడ్జెట్‌లో నిధులు కేటాయించాలి

- సీపీఎం బృందం



**సంతనూతలపాడు, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త**

మండలంలోని పేర్నమిట్టలో నిర్మించతలపెట్టిన ఆంధ్రకేసరి విశ్వవిద్యాలయ భవన నిర్మాణాలకు బడ్జెట్‌లో నిధులను కేటాయించాలని సీపీఎం బృందం బుధవారం నాడు ఆయా ప్రాంతాన్ని పరిశీలించి అనంతరం డిమాండ్ చేసింది. ముఖ్యంగా పేర్నమిట్టలో విశ్వ విద్యాలయానికి కేటాయించిన 110 ఎకరాల స్థలాన్ని సీపీఎం బృందం పరిశీలించారు. ఈ సందర్భంగా సీపీఎం బృందం నాయకులు మాట్లాడుతూ యూనివర్సిటీ పేర్లు మార్చారు కాని,బల్డింగ్‌లు మాత్రం ఒక్కటి కూడా నిర్మాణాలు ప్రారంభించలేదన్నారు. ఎప్పటికి ప్రారంభిస్తారో కూడా అర్థం కాని పరిస్థితి ఉందన్నారు. ఈ బడ్జెట్‌లో కేవలం 104 కోట్లు మాత్రమే కేటాయించారని, ఇది ఉద్యోగుల జీతాలకు మాత్రమే సరిపోతుందన్నారు. క్లాసులు ప్రారంభించడానికి బిల్డింగ్‌ల నిర్మాణానికి బడ్జెట్‌లో నిధులను కేటాయించకపోవడం యూనివర్సిటీ పట్ల పాలకులకు ఏ విధమైన శ్రద్ధ ఉందో అర్థం అవుతుందన్నారు. దాని చుట్టు పక్కల కొంత ఆక్రమణలకు గురవుతున్నా పట్టించుకునే నాధుడే లేరన్నారు. ఇప్పటికైనా బడ్జెట్‌ను సవరించి రూ.300 కోట్లను కేటాయించి బిల్డింగ్ నిర్మాణాలను ప్రారంభించి పూర్తి చేసి క్లాసులను ఇక్కడే బోధించాలని డిమాండ్ చేశారు. ఈ బృందంలో సీపీఎం ఒంగోలు నగర కార్యదర్శి చీకటి శ్రీనివాసరావు, సీపీఎం నాయకులు తంబి శ్రీనివాసరావు,జిల్లా కమిటీ సభ్యులు బంకా సుబ్బారావు, సంతనూతలపాడు మండల నాయకులు నెరుసుల వెంకటేశ్వర్లు, కోడూరి రామకృష్ణారెడ్డి, షేక్ కాలేషా, ఉంగరాల రామకృష్ణ, ఆముదాల కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## న్యాయం జరిగేంత వరకు బాధిత కుటుంబానికి అండగా ఉంటాం

- ప్రజా సంఘాలు



**సింగరాయకొండ,ఫిబ్రవరి 25, ప్రభాతవార్త**

మండలంలోని మూలగుంటపాడు గ్రామంలో ఉన్న శ్రీ చైతన్య నవోదయ కోచింగ్ సెంటర్‌లో విద్యార్థి తౌషిక్ అనుమానాస్పద మృతి ఘటనపై ప్రజా సంఘాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశాయి. బుధవారం పట్టణంలోని సిఐటియు కార్యాలయంలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో తౌషిక్ మృతి కి సంఘీభావ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ఘటనపై సిట్టింగ్ జడ్జి లేదా విశ్రాంత న్యాయమూర్తి ఆధ్వర్యంలో స్వతంత్ర విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. జిల్లా యంత్రాంగం నియమించిన త్రిసభ్య కమిటీ విచారణ నివేదికను ఆలస్యం చేయకుండా వెంటనే ప్రజలకు వెల్లడించాలని కోరారు.అనుమతి లేకుండా నడుస్తున్న నవోదయ కోచింగ్ సెంటర్‌పై తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.నివేదిక విడుదలలో జాప్యం వెనుక పలు అనుమానాలకు తావిస్తోందని పేర్కొంటూ,విద్యార్థి మృతికి కారకులపై కఠిన చర్యలు తీసుకోవాలని, ఈ కేసును క్రిమినల్ కోణంలో పూర్తి స్థాయి దర్యాప్తు చేయాలని కోరారు. కోచింగ్ సెంటర్ అక్రమ నిర్వహణపై ఉన్న ఆరోపణలను సమగ్రంగా విచారించాలని, పోలీసుల దర్యాప్తులో జాప్యం లేకుండా విచారణ వేగవంతం చేసి మృతి కి కారణమైన బాధ్యులును కూడా వెలుగులోకి తేవాలని సూచించారు.విద్యార్థి ప్రాణానికి విలువ లేదా? ఈ ఘటనపై ప్రభుత్వ పెద్దల స్పందన లేకపోవడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేసిన ప్రజాసంఘాల నాయకులు, న్యాయం జరిగేంత వరకు బాధిత కుటుంబానికి అండగా నిలుస్తామని స్పష్టం చేశారు. ఐక్య కార్యాచరణతో ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.ఈ నేపథ్యంలో విద్యార్థి మృతి ఘటనపై రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించాలని, అన్ని రాజకీయ, విద్యార్థి, సామాజిక సంఘాలు పాల్గొని సంయుక్త నిర్ణయం తీసుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు రావినూతల కోటి మాదిగ, బీసీ నాయకుడు మిరియం శ్రీనివాసులు, సిఐటియు నాయకులు రాము, ఏపీసీఎల్సీ జిల్లా అధ్యక్షులు క్రాంతి, ఎస్ఎఫ్ఐ, మైనార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వెలుగొండతో దొనకొండ, కురిచేడు ప్రాంతాలకు తాగునీరు



**దర్శి, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త**

మన ప్రాంతాన్ని సస్యశ్యామలం చేసి సిరులు కురిపించేందుకు వెలుగొండ ప్రాజెక్టును పూర్తి చేసేందుకు విచ్చేసిన అపర భగీరధుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకి దర్శి ప్రజానీకం తరుపున టీడీపీ ఇన్‌చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. రూ.456 కోట్లతోచేపట్టిన వెలుగొండ ప్రాజెక్టు ఫీడర్‌కెనాల్ లైనింగ్ పనుల శంకుస్థాపనకు బుధవారం మార్కాపురం విచ్చేసిన సందర్భంగా వెలుగొండ ప్రాజెక్టు పనులను ముఖ్యమంత్రి పరిశీలించి పనుల పురోగతినిప్రాజెక్టు ఏఏ ప్రాంతాలకు తాగునీరు అందిస్తుంది అన్న వివరాలను ఇంజనీరింగ్ అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా మన దర్శి తెలుగుదేశంపార్టీ ఇన్‌చార్జి డాక్టర్ గొట్టిపాటిలక్ష్మితో కొద్దిసేపు ముఖ్యమంత్రి చంద్రబాబు వెలుగొండ ప్రాజెక్టుతో దర్శి నియోజకవర్గంలోని దొనకొండ, కురిచేడు ప్రాంతాలలో తాగునీటికి ఇబ్బందులు లేకుండా ఉంటాయని ఆయన వివరించారు.ఫీడర్ కెనాల్ పొడిగించడం డాట్‌ల్యాండ్‌ను సస్యశ్యామలంచేసేలక్ష్యంతోఈ ప్రాజెక్టుని చేపట్టామని ముఖ్యమంత్రి వివరించారు.

# పొలం పిలుస్తుంది కార్యక్రమం






**దొనకొండ , ఫిబ్రవరి 25, ప్రభాతవార్త**

మండలంలోని కొచ్చర్లకోట, సిద్దాయి పాలెం గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం ను మంగళవారం నాడు మండల వ్యవసాయ అధికారి వి బాలకృష్ణ నాయక్, వ్యవసాయ బృం దం నిర్వహించారు ..ఈ కార్యక్రమంలో భాగంగా దొనకొండ మండల వ్యవసాయ అధికారి వి బాలకృష్ణ నాయక్ మాట్లాడుతూ సూపర్ చెక్ తనిఖీ నిమిత్తం ఈ గ్రామాల్లో 202526 రబీ సీజన్లో గ్రామ వ్యవసాయ సహాయకులు చేసిన ఈ పంట నమోదును పరిశీలించారు.గ్రామ వ్యవసాయ సహాయకులు "ఈ పంట నమోదు యాప్" లో రైతు సాగు చేసిన పంటల వివరాలు, అదే రైతు కి సంబంధించి క్షేత్రస్థాయిలో రైతు సాగుచేసిన పంట పేరు, సర్వే నెంబరు, విస్తీర్ణం తదితర వివరాలు ఒకే విధంగా ఉన్నాయా లేదా అని తనిఖీ చేశారు. కంది,కొనుగోలు కేంద్రాలు త్వరలో ప్రారంభం కానున్నట్లు ఆయన తెలిపారు.కావున కంది పంట ప్రభుత్వ మద్దతు ధర 8000/ రూపాయలుగా ఉన్నదని ఏవో. తెలియజేశారు. రైతులు ప్రభుత్వం కొనుగోలు కేంద్రము ల ద్వారా అమ్ముకోదలచినట్లయితే తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. అందుకోసం ప్రతి రైతు తమ సమీపంలోని రైతు సేవ కేంద్రాన్ని సంప్రదించి సీఎం యాప్ నందు, పొలం పాస్ బుక్ జిరాక్స్, ఆధార్‌కార్డు వివరాల ఆధారంగా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని ఏవో వి బాలకృష్ణ నాయక్ వెల్లడించారు. అదేవిధంగా ఇంకా ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకోకుండా మిగిలి ఉన్న రైతులు తప్పనిసరిగా రైతు సేవా కేంద్రాలలోని గ్రామ వ్యవసాయ సహాయకులును సంప్రదించి ఫార్మర్ రిజిస్ట్రే పోర్టల్ లో రిజిస్ట్రేషన్ చేయించుకొని యూనిక్ ఐడి నెంబర్ పొందినట్లయితే,తద్వారా అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ మొదలగు వ్యవసాయ శాఖ పథకాలుకి అర్హులు అవుతారని తెలిపారు..ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి ఎస్.వెంకట్రావు, గ్రామ వ్యవసాయ సహాయకులు రఫీ, బహుళార్థ ప్రయోజన విస్తరణ అధికారి విన్ని బాబు,ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు..

# శనగ రైతులకు కూటమి ప్రభుత్వం భరోసా

- శనగ రైతుకి గిట్టుబాటు గ్యారంటీ
- ఈ నెల 28న 19 కేంద్రాలలో కొనుగోలు ప్రారంభం
- మంత్రి అచ్చెన్న నేతృత్వంలో మార్క్‌ఫెడ్ చర్యలు
- ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు వెల్లడి



**మార్టూరు,ఫిబ్రవరి 25, ప్రభాతవార్త**

శనగ రైతుల ప్రయోజనాలే ప్రభుత్వానికి ప్రథమ ప్రాధాన్యమని పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు స్పష్టం చేశారు. ఈనెల 28వ తేదీన పర్చూరు నియోజకవర్గ వ్యాప్తంగా శనగ కొనుగోలు కేంద్రాలను ప్రారంభించనున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు, వ్యవసాయశాఖ మంత్రి కింజారపు అచ్చెన్నాయుడు నేతృత్వంలో మార్క్‌ఫెడ్ ఆధ్వర్యంలో పీఏసీఎస్‌ల ద్వారా 19 బెంగాల్ గ్రామ్(శనగ) కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. ఈనెల 28వ తేదీ నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని కేంద్రాలను ప్రారంభిస్తామని పేర్కొన్నారు. శనగలకు క్వింటాకు రూ.5,875 కనీస మద్దతు ధర ప్రకటించిన నేపథ్యంలో రైతులు మధ్యవర్తుల భారిన పడకుండా ప్రభుత్వ కేంద్రాల ద్వారా నేరుగా పంటను విక్రయించుకునేలా చ్యలు చేపట్టినట్లు పేర్కొన్నారు. రైతులకు గిట్టుబాటు ధర అందించడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు.

**నియోజకవర్గంలో 19 కేంద్రాలు :**

పర్చూరు నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో మొత్తం 19 శనగ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు ఎమ్మెల్యే ఏలూరి వెల్లడించారు. ఈనెల 28వ తేదీ నుంచి శనగ కొనుగోలు జరుగుతాయని వెల్లడించారు. రైతుల అవసరానికి అనుగుణంగా మరిన్ని కేంద్రాలు కూడా ఏర్పాటు చేసేందుకు యంత్రాంగం సిద్దంగా ఉందన్నారు.

**మండలాల వారీగా కేంద్రాలు ఇలా :**

చిన్నగంజాం మండలంలో చింతగుంపల పీఏసీఎస్, సంతరావూరు పీఏసీఎస్, ఇంకొల్లు మండలంలో భీవరం పీఏసీఎస్,ఇంకొల్లు పీఏసీఎస్,కొణికి పీఏసీఎస్, పావులూరు పీఏసీఎస్, కారంచేడు మండలంలో ఆదిపూడి పీఏసీఎస్,దగ్గుబాడు పీఏసీఎస్,నాయుడువారిపాలెం పీఏసీఎస్,కొడవలివారిపాలెం పీఏసీఎస్, మార్టూరు మండలం కోలలపూడి పీఏసీఎస్, యద్దనపూడి మండలం పూనూరు పీఏసీఎస్, పర్చూరు మండలం బోడవాడ మందగుంట పీఏసీఎస్, నాగులవరం పీఏసీఎస్, నూతలపాడు పీఏసీఎస్, రమణయ్యపాలెం పీఏసీఎస్, వీరన్నపాలెం పీఏసీఎస్, పోతుకట్ల పీఏసీఎస్,పర్చూరు పీఏసీఎస్‌లలో కొనుగోలు కేంద్రాలు చేపట్టడం జరుగుతుందన్నారు.

7_7.qxd 2/26/2026 12:01 AM Page 1



## స్వాతంత్ర సమరయోధుడు ఉయ్యాలవాడ నరసింహ రెడ్డిని భారత ప్రభుత్వం గుర్తించాలి

**- ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్ బి యస్ నారాయణరెడ్డి**



**కొమరోలు, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త**

భారత ప్రభుత్వం ప్రథమ స్వాతంత్ర్య సమరయోధుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డిని గుర్తించి భారత ప్రభుత్వం తరఫున భారతరత్న ఇవ్వాలని ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్ బియస్ నారాయణ రెడ్డి అన్నారు. కొమరోలు మండలంలోని ఉన్నత పాఠశాలలు అన్నిటికి ఉయ్యాలవాడ నరసింహారెడ్డి చిత్రపటం అందించామని ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్ బియస్ నారాయణరెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో భాగంగా బుధవారం కొమరోలు మండలంలోని రాజుపాలెం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు గర్రె వెంకటచంద్రశేఖర్, కొమరోలు ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కల్లూరి శివనాగేశ్వరరావుకి, అల్లినగరం ప్రధానోపాధ్యాయులు మామిడి పద్మజకి, కొమరోలు పబ్లిక్ స్కూల్ ప్రధానోపాధ్యాయులు కేపీ చిన్న గురవయ్యకు, యస్‌బిఎస్‌ఆర్ఎం హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు బి సుబ్బారెడ్డికి, తాటిచెర్ల మోటు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస రెడ్డికి ఉయ్యాలవాడ నరసింహారెడ్డి చిత్రపటాలు అందించారు. అనంతరంసంఘసేవకులు బి యస్ నారాయణరెడ్డి మాట్లాడుతూ రెండు తెలుగు రాష్ట్రాలు ఆయన జయంతిని వర్ధంతిని అధికారికంగా ప్రకటించి ఆయనకు గుర్తింపు ఇవ్వాలని అదేవిధంగా రెండు రాష్ట్రాలతో పాటు దేశవ్యాప్తంగా అన్ని శాఖలలోనూ ఆయన యొక్క జయంతిని, వర్ధంతిని నిర్వహించాలని కోరారు. ఆనాడు భారత దేశంలో ఉండేటువంటి సంస్కృతి సాంప్రదాయాలతోపాటు మనకు ఉండే సంపదను దోచుకోవడము అంగ్లేయులు యొక్క దౌర్జన్యాలను తట్టుకోలేక యువకుడైన, ధైర్యవంతుడైన, సాహసోపేతుడైన వీర సింహం ఉయ్యాలవాడ నరసింహారెడ్డి ఎదురు తిరిగి అన్యాయాన్ని ఎదుర్కొన్న వ్యక్తి ఉయ్యాలవాడ నరసింహారెడ్డి అని తెలిపారు. చెదలు పడితే పురుగుమందు కొట్టి పారదోలినట్టు మన దేశానికి పట్టిన ఆంగ్లేయులు చెదలను తరిమే ఉద్దేశంలో ఆయన వీరోచితమైనటువంటి పోరాటం చేసి మా దేశం తిండి తింటూ మా దేశంలో గాలి పీలుస్తూ మా వాళ్ళ శ్రమను దోచుకుంటూ మా మీద పెత్తనం చెలాయించడానికి మీరు ఎవర్రా అని ఎదురు తిరిగిన గొప్ప వ్యక్తి అని తెలిపారు. విద్యార్థిని విద్యార్థులకు ప్రస్తుతం సమాజంలో జరిగే అవినీతి అక్రమాలు అన్యాయము జరుగుతుంది కాబట్టి మంచి విద్యను అందుకొని ఉయ్యాలవాడ నరసింహారెడ్డిలాగే ధైర్యంగా ఎదుర్కోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. నరసింహారెడ్డి బాటలో అందరూ ధర్మం కోసం ఈ దేశం కోసం పాటుపడే శక్తి సామర్థ్యాలను అలవర్చుకొని ముందుకు నడుస్తూ పేరు ప్రఖ్యాతులతో మన ప్రాంతంలో విద్యార్థుల యొక్క నడవడికను అందరికీ ఆదర్శంగా ఉండే విధంగా ఉపాధ్యాయులు తయారు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వాసవి జాగృతి మిత్రమండలి క్లబ్ గిద్దలూరు ప్రెసిడెంట్ శివపురం హరికృష్ణ, శ్రీ వీరబ్రహ్మేంద్ర డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ కెపి పెద్ద గురవయ్య, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఘన స్వాగతం పలికిన నేతలు

**- మార్కాపురం సభలో ఉత్సాహ జ్వాలలు**



**మార్కాపురం, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త**

మార్కాపురం సభా స్థలి ప్రాంగణం బుధవారం రాజకీయ నేతల రాకతో కళకళలాడింది. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మధ్యాహ్నం 1:51 నిమిషాలకు హెలిప్యాడ్ వద్దకు చేరుకోగా, ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. హెలిప్యాడ్ నుంచి సభా స్థలికి ఆయనను ఆహ్వానిస్తూ నాయకులు, కార్యకర్తలు హర్షధ్వానాలు చేశారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రులు గొట్టిపాటి రవికుమార్, నిమ్మల రామానాయుడు, డోలా బాల వీరాంజనేయ స్వామి హాజరయ్యారు. అలాగే ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాస్‌రెడ్డి, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ రావు, కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుమల అశోక్ రెడ్డి, కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు, సంతనూతలపాడు ఎమ్మెల్యే బిఎన్ విజయ్ కుమార్, మాజీ మంత్రి దేవినేని ఉమా మహేశ్వరరావు తదితరులు సభకు విచ్చేశారు. ముఖ్యమంత్రి రాకతో సభా ప్రాంగణం ఉత్సాహంతో నిండిపోయింది. పార్టీ శ్రేణులు, అభిమానులు పెద్దఎత్తున చేరుకుని నాయకత్వానికి తమ మద్దతు తెలియజేశారు. సభావేదిక వద్దకు ముఖ్యమంత్రిని నాయకులు ఆహ్వానించి పుష్పగుచ్ఛాలు అందజేసి ఘనంగా స్వాగతించారు. ఇచ్చిన హామీ మేరకు మార్కాపురంను జిల్లా కేంద్రంగా ప్రకటించడం, అలాగే వెలుగొండ ప్రాజెక్టును పూర్తి చేయడంపై జిల్లా నాయకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అభివృద్ధి దిశగా తీసుకున్న నిర్ణయాలతో ప్రజల్లో విశ్వాసం పెరిగిందని వారు పేర్కొన్నారు. సభ ప్రారంభానికి ముందు వేదికపై నాయకుల సమక్షంలో హర్షాతిరేక వాతావరణం నెలకొంది.

## భూ రికార్డుల ప్రక్షాళనకు శ్రీకారం

**- క్యూఆర్ కోడ్‌తో పాస్ పుస్తకాలు**

**- మార్కాపురం కలెక్టరేట్ నూతన భవనానికి రూ.50 కోట్లు మంజూరు**



**మార్కాపురం, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త**

మార్కాపురం జిల్లాలో భూ రికార్డుల సమస్యలను శాశ్వతంగా పరిష్కరించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. గతంలో జరిగిన భూ వివాదాలపై ప్రక్షాళన చేపట్టి, సర్వే నిర్వహించి రాజముద్రతో పాస్ పుస్తకాలు జారీ చేస్తున్నామని వెల్లడించారు. క్యూఆర్ కోడ్‌తో భూమి రికార్డులు భద్రంగారూ పొందిస్తున్నామని, తప్పుడు రికార్డులు సృష్టిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మార్కాపురం జిల్లా కలెక్టరేట్ నూతన భవన నిర్మాణానికి రూ.50 కోట్లు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. జిల్లాను ఉద్యాన హబ్‌గా తీర్చిదిద్దేందుకు బ్లూప్రింట్ సిద్ధం చేస్తున్నామని తెలిపారు. రాజకీయ విమర్శలను పట్టించుకోకుండా ప్రజల సేవకే అంకితమై ఉంటానని, అభివృద్ధి రాజకీయాలకే ప్రాధాన్యం ఇవ్వాలని ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు.

## జూలైలో నల్లమల సాగర్, త్వరలో వెలిగొండ అంకితం

**- రైతుల జీవితాల్లో వెలుగులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు**



**మార్కాపురం, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త**

రాష్ట్రంలో సాగునీటి విస్తరణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. 2027 గోదావరి పుష్కరాలలోపు పోలవరం ప్రాజెక్టు పూర్తి చేసి జాతికి అంకితం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ ఏడాది జూలై నాటికి నల్లమల సాగర్ పూర్తి చేసి, వెలిగొండ ప్రాజెక్టును అంకితం చేస్తామని తెలిపారు. ఈ ప్రాజెక్టు కోసం ఇంకా రూ.2వేల కోట్లు అవసరమని వెల్లడించారు. గోదావరి నుంచి 6వేల టీఎంసీలు, కృష్ణా నుంచి 1500టీఎంసీల నీరు సముద్రంలోకి వృథాగాపోతుందని, వెలిగొండకు కేవలం 53టీఎంసీలు చాలు అని పేర్కొన్నారు. వరద జలాలను భూగర్భజలాల పెంపుకు వినియోగించేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. రాయలసీమతో పాటు ప్రకాశం, మార్కాపురం జిల్లాలను ఉద్యాన పంటల హబ్‌గా అభివృద్ధి చేస్తామని చెప్పారు. రూ.1300 కోట్లతో నల్లమల సాగర్ ద్వారా ఇంటింటికి తాగునీరు అందిస్తామని హామీ ఇచ్చారు.

## పార్టీ బలోపేతమే లక్ష్యంగా మండల కన్వీనర్ ఆధ్వర్యంలో సీఎం సభకు బారీగా తరలివెల్లిన కార్యకర్తలు



**త్రిపురాంతకం, ఫిబ్రవరి 25,ప్రభాతావార్త**

మార్కాపురం జిల్లా ఏర్పడిన తర్వాత మొదటిసారిగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు జిల్లాకు విచేయుచున్న సందర్భంగా సభను జయప్రదం చేయడమే లక్ష్యంగా మండలంలోని అందరి నాయకులను కలుపుకొని గ్రామాలు కలియతిరిగి ప్రజలతో మమేకమై ప్రజలను సీఎం సభకు తరలించడంలో మండల కన్వీనర్ వలరాజ్ యాదవ్ కృషి అభినదనీయమని కార్యకర్తలు తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం ద్వారా పార్టీ క్యాడర్‌లో ఒక నూతనోత్తేజం నింపుకున్నదనడంలో సందేహమే లేదు.ఈ కార్యక్రమంలో డిసి మెంబర్ దేవినేని చలమయ్య, సీనియర్ నాయకులు ఆళ్ల నాసర్‌రెడ్డి, మాజీ మండల కన్వీనర్, మిట్టపాలెం సొసైటీ ప్రెసిడెంట్ మల్లెల అల్లూరి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కృత్రిమ గర్భధారణ లింగ నిర్ధారితపై అవగాహన



**రాచర్ల, ఫిబ్రవరి 25 ,ప్రభాతవార్త**

కృత్రిమ నిర్ధారణ లింగ నిర్ధారిత ఇంజక్షన్ల గురించి రైతులు తెలుసుకోవాలని జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ డిప్యూటీ డైరెక్టర్‌డాక్టర్ బి.మురళీకృష్ణ (ఈఓడిఎల్‌డిఏ) అన్నారు. రాష్ట్రీయ గోకుల్ మిషన్ కార్యక్రమంలో భాగంగా మేలుజాతి లేగదూడల ప్రదర్శన కార్యక్రమం మండలంలోని సోమిదేవిపల్లి,అనుమలవీడు గ్రామాల్లో బుధవారం నిర్వహించగా ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కృత్రిమ గర్భధారణ ద్వారా పుట్టిన లేగ దూడలను ప్రదర్శించి సిబ్బందితో ర్యాలీ నిర్వహించారు. పాల ఉత్పత్తి పెరుగుదల గేదెల్లో వచ్చే సీజనల్ వ్యాధుల గురించి రైతులకు అవగాహన కల్పించారు కార్యక్రమంలో పాల్గొన్న రైతులకు మినరల్ బ్లాక్స్ విటమిన్ బి కాంప్లెక్స్ టానిక్‌లను పంపిణీ చేసి ఒకటి రెండు మూడుతో పాటు ప్రతి రైతుకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు, కేఎస్ పల్లి వెల్లుపల్లి,రాచర్ల, అనుమలవీడు పశు వైద్యాధికారులు డాక్టర్ బాలు నాయక్, శ్రావణ్, వెంకటేశ్వర్లు, హరిబాబు, నాగమణి, పశువైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జేపీ చెరువులో అన్నదానం

**రాచర్ల, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త**

శ్రీశ్రీశ్రీ పట్టాభి సీతారామ లక్ష్మణ భరత శత్రుఘ్న హనుమత్ సమేత దేవాలయం జీర్ణోద్ధరణ, విమాన గోపుర శిఖర కలశ ప్రతిష్ట, నూతన ధ్వజ ప్రతిష్ట మహోత్సవ సందర్భంగా జేపీ చెరువు గ్రామంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు దాతలు కన్నసాని గోపాలరావు ధనలక్ష్మి దంపతులు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. తమ తండ్రి కన్నసాని చిన్న ఓబయ్య తల్లి రామలక్ష్మమ్మ జ్ఞాపకార్థం ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. తమ సోదరులు కన్నసాని సూర్యనారాయణ, సుబ్బలక్ష్మి, ఓబులపత్తి నీలావతి, వారి కుమారులు కుమార్తెల సహకారంతో చేపట్టినట్లు తెలిపారు.

## 28న ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ

**రాచర్ల, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త**

ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు ఈనెల 28వ తేదీ శనివారం ఇవ్వడం జరుగుతుందని మండల ఎంపీడీవో ఎస్ వెంకటరామిరెడ్డి బుధవారం తెలిపారు. మార్చి 1వ తేదీ ఆదివారం కావడంతో ఈనెల 28 శనివారం రోజు పంపిణీ చేస్తున్నామన్నారు. దండోరా ద్వారా లబ్ధిదారులకు తెలియజేసి అందరు తీసుకునే విధంగా చూడాలన్నారు. అందుబాటులో లేని వారికి 2వ తేదీ సోమవారం ఇవ్వాలని అన్నారు. ఉదయం 6:30 నుండి పంపిణీ కార్యక్రమం లబ్ధిదారుల ఇళ్ల వద్దనే సజావుగా సక్రమంగా జరగాలన్నారు. ఐవిఆర్‌యస్ కాల్స్‌పై లబ్ధిదారులకు ప్రజలకు అవగాహన కల్పించాలని సిబ్బందికి సూచించారు.

## ముఖ్యమంత్రి సభకు భారీగా తరలి వెళ్ళిన కూటమి శ్రేణులు



**రాచర్ల, ఫిబ్రవరి 25 ,ప్రభాతవార్త**

జిల్లా కేంద్రమైన మార్కాపురంలో బుధవారం జరిగిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు భారీ బహిరంగ సభకు మండలం నుండి కూటమి శ్రేణులు అధిక సంఖ్యలో బయలుదేరి తరలి వెళ్లారు. మండలంలోని 14 పంచాయతీల నుండి ఆయా గ్రామాల కూటమి నాయకులు ఆధ్వర్యంలో ఆర్టీసీ బస్సులు వివిధ వాహనాల్లో భారీగా తరలి వెళ్లారు. రాష్ట్ర గ్రీనింగ్ అండ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ డైరెక్టర్ కె యోగానంద్ ఆధ్వర్యంలో టిడిపి, జనసేన, బిజేపి శ్రేణులు ప్రత్యేక వాహనాలలో ర్యాలీగా తరలివెళ్ళగా ఆయన జెండా ఊపి ప్రారంభించారు.

## సీఎం సభకు తరలివెల్లిన జనసేన నాయకులు శ్రావణి వెంకటేశ్వర్లు

**- 100 మోటారు సైకిళ్లతో ర్యాలీ**



**కొనకనమిట్ల, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త**

మార్కాపురంలో బుధవారం నిర్వహించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు బహిరంగ సభకు జనసేన నాయకులు శ్రావణి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో 100 మోటారు సైకిళ్లతో కార్యకర్తలతో ర్యాలీగా వెళ్లారు. పొదిలి నుంచి మోటారు సైకిళ్లతో కార్యకర్తలు, అభిమానులతో కలిసి వెళ్లారు.

## యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి

**- ఎంపీడీవో కట్టా శ్రీనివాసులు**



**లింగసముద్రం, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త**

మండలంలోని ముత్యాలపాడు స్వర్ణ గ్రామంను ఎంపీడీవో కట్టా శ్రీనివాసులు బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పలు రికార్డులను పరిశీలించారు.యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని సిబ్బందికి సూచించారు. డిప్యూటీ ఎంపీడీవో పూర్ణచంద్రరావు సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేసి ఇంటి పన్నులను నూరుశాతం వసూళ్ల చేయాలని సిబ్బందికి సూచించారు. అనంతరం ఎంపీడీవో,డిప్యూటీ ఎంపీడీవో పంచాయతీలో జరుగుతున్న పనులను పర్యవేక్షించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కట్టా శ్రీనివాసులు, డిప్యూటీ ఎంపీడీవో పూర్ణచంద్రరావు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఇయు నూతన జిల్లా కమిటి పరిచయ కార్యక్రమం



**మార్కాపురం టౌన్, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త**

నూతనంగా ఏర్పడిన మార్కాపురం జిల్లా ఆర్టీసి ఇయు ప్రథమ నిర్మాణ మహాసభలో నూతన జిల్లా కమిటి పరిచయ కార్యక్రమాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు.ఉమ్మడి జిల్లాకార్యదర్శి ఎస్.పోలయ్య, జోనల్ ఉపాధ్యక్షులు చక్రపాణి యాదవ్‌ల ఆధ్వర్యంలో మార్కాపురం జిల్లా నూతన కమిటిని డిపిటిఓ జి.సత్యనారాయణకు నూతన జిల్లా ఇయు అధ్యక్ష, కార్యదర్శులు సిహెచ్. జనార్ధన్, జి.వి. రత్నంలు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నాలుగు డిపోలలో డ్యూటీ చార్టుల గురించి, పొదిలి డిపో సమస్యల గురించి, గిద్దలూరు డిపో చైల్డ్ కేర్ లీవుల గురించి చర్చించారు. ఈ సందర్భంగా సి.హెచ్. జనార్ధన్ మాట్లాడుతూ ఆర్టీసి ఉద్యోగులకు ఇయు అండగా నిలుస్తుందన్నారు. ప్రధాన సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్ళి త్వరితగతిన పరిష్కరించేలా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రీజనల్ వైస్ ప్రెసిడెంట్ సయ్యద్ బాషా హుస్సేన్, రీజనల్ జాయింట్ సెక్రటరి ఎన్.వి. బాష, రీజనల్ పబ్లిసిటి సెక్రటరి శేఖర్ నాయుడు, రీజనల్ ట్రెజరర్ టి.వి.రమణ, డిపో కార్యదర్శి ఎం.ఎన్.కుమార్, డిపో అధ్యక్షులు బిబి వెంకటేశ్వర్లు, రీజనల్ అసిస్టెంట్ సెక్రటరి కె. మంగమ్మ, నాలుగు డిపోల అధ్యక్ష, కార్యదర్శులు, గ్యారేజి అధ్యక్ష, కార్యదర్శులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## మార్కాపురం సీఎం సభకు తరలివెళ్లిన టీడీపీ నాయకులు

**కొనకనమిట్ల, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త**

మార్కాపురం పట్టణంలో బుధవారం జరిగిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు బహిరంగ సభకు కొనకనమిట్ల మండలం నుంచి టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు వాహనాల్లో తరలి వెళ్లారు. సభకు తరలివెళ్లిన వారిలో మండల టీడీపీ కన్వీనర్ మూరబోయిన బాబురావు, తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి కామసాని రామిరెడ్డి, మాజీ మండల కన్వీనర్లు తాతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, కనకం నరసింహారావు, వెలుగొండ ఆలయ చైర్మన్ కుందురు కాశిరెడ్డి, టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి జవ్వాజి భాషాపతి నాయుడు, ఏఎంసీ వైస్ చైర్మన్ పందిటి తిమోతి, తెలుగు యువత నాయకులు, సర్పంచ్ పెరికే సుఖదేవ్, ఎం.కాటమరాజు, బీసీ సెల్ నాయకులు అంకాల రోశయ్య, నాయకులు కిలారి బొంతయ్య, పులిగురా శ్రీను, ముక్కల శ్రీనివాస్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, పలు గ్రామాల నాయకులు, వెలుగు ఆధ్వర్యంలో పొదుపు గ్రూపు మహిళలు తరలి వెళ్లారు.

## నేడే దేకనకొండ తిరునాళ్ల

**కురిచేడు, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త**

మండలంలోని దేకనకొండ, బయ్యవరం, పెద్దవరం పొలిమేర్లలో గల శింగరకొండ పై వేంచేసియున్న శ్రీ లక్ష్మీనరసింహస్వామి తిరునాళ్ల గురువారం నాడు జరగనుంది. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు జరగకుండా అన్ని ఏర్పాట్లు కమిటీ వారు చేశారు. ఒక్క విద్యుత్ ప్రభ ఏర్పాటు చేయనున్నట్లు సమాచారం.

## గురువారం సమస్యలపై చర్చించనున్న బుర్రా



**కందుకూరు ఫిబ్రవరి 25,ప్రభాతవార్త**

మాజీ శాసనసభ్యులు కందుకూరు నియోజకవర్గం వైయస్ఆర్ సీపీ ఇన్చార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ గురువారం కందుకూరు రానున్నట్లు వైసీపీ కార్యాలయ ప్రతినిధి ఎన్.విజయకుమార్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.మధ్యాహ్నం 2గం౹౹ల నుంచి కందుకూరు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గంలో నెలకొంటున్న పలు సమస్యలను సంబందిత నాయకులు,కార్యకర్తలుతో చర్చించనున్నట్లు ఆయన తెలిపారు. కావున కార్యకర్తలు పార్టీ అభిమానులు గమనించాల్సిందిగా ఆయన సూచించారు.

## సీఎంను కలిసిన ఎమ్మెల్యే ఇంటూరి



**కందుకూరు ఫిబ్రవరి 25,ప్రభాతవార్త**

రాష్ట్రముఖ్యమంత్రి చంద్రబాబును కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు బుధవారం మార్కాపురంలో మర్యాదపూర్వకంగా కలిశారు. వెలుగొండప్రాజక్టు ఫీడర్ కాలువ పనుల శంకుస్థాపనకు సందర్భంగా విచ్చేసిన ఆయనను హెలిప్యాడ్ వద్ద ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌తోపాటు సహచర ఎమ్మెల్యేలతో నాగేశ్వరరావు కలిసి స్వాగతం పలికారు.

## నాగర్‌కర్నూల్‌లో చిన్నారిని హత్యకు ఖండన

**- దోషులును కఠినంగా శిక్షించాలన్న రజకసంఘం**

**- దేశవ్యాప్త ఉద్యమానికి తెరదీస్తామంటున నేతలు**



**కందుకూరు ఫిబ్రవరి 25,ప్రభాతవార్త**

నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మెర గ్రామానికి చెందిన 2నెలలు పసిపాప మౌనిక అగ్రకుల దురహంకారానికి బలైన సంఘటన పట్ల కందుకూరు సంత్‌గాడ్గేబాబా రజకసంఘం తీవ్ర ఆగ్రహం మరియు విచారం వ్యక్తం చేసింది.అమాయక చిన్నారిని హత్యచేయడం సమాజాన్ని కలచివేసే విషాదకర సంఘటని రజకసంఘనేతలు బీమవరపు బుచ్చయ్య, చిట్యాల శ్రీనివాసులు, కండ్లగుంట మోహనరావు తదితరులు తీవ్రంగా ఖండించారు.2నెలల పసిబిడ్డను దారుణంగా కాలితో తన్ని చంపిన దురహంకారులైన సదరు రెడ్లను అరెస్టుచేయడంలో పోలీసులు మీనవేషాలు లెక్కిస్తున్నారని ఆరోపించారు.డబ్బులు కట్టకుండా గుడిలోకి వచ్చిందన్న సాకుతో బాలింతైన చాకలిని కొట్టడం దారుణమన్నారు.బాధితురాలు 2నెలల పచ్చిబాలింతని పసిబిడ్డని సాక్ష్యంగా ఆ దుర్మార్గులకు చూపిస్తే కాళ్లతో తొక్కిచంపారని ఆరోపించారు. ఇటువంటి శిశుహంతకులును కనీసం అరెస్ట్ చేయలేకపోయిన పోలీసులు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. నిందితులును అరెస్టుచేయకుండా న్యాయం చేయాలంటున్న తల్లిని అరెస్టుచేయాలని పోలీసులు పన్నుతున్న కుయుక్తులను వారు తీవ్రంగా ఖండించారు. తగిన చర్యలు తీసుకోకపోతే తెలుగురాష్ట్రాలతోపాటు దేశవ్యాప్తఉద్యమం చేపడతామని బుచ్చయ్య హెచ్చరించారు.

## 27న పొదిలిలో ఏపీటీఎఫ్ ఆధ్వర్యంలో ధర్నా

**కొనకనమిట్ల, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త**

ఉపాధ్యాయుల సమస్యలపై ఏపీటీఎఫ్ ఆధ్వర్యంలో ఈనెల 27న పాత తాలూకా కేంద్రం పొదిలిలో ధర్నా జరుగుతుందని ఏపీటీఎఫ్ జోన్ కన్వీనర్ కో కన్వీనర్లు పి.హనుమంతరావు, కే.తిరుమల, ఎం.శ్రీనివాసులు,ఎం.కోటేశ్వరరావులు తెలిపారు. 30శాతం మధ్యంతర భృతిని వెంటనే ప్రకటించాలని, 12వ పీఆర్సీ కమీషన్‌ను నియమించాలని సీపీఎస్‌ను రద్దు చేయాలని, సరండర్ లీవ్ బకాయిలు వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు. ఈ ధర్నాకు పొదిలి, కొనకనమిట్ల, మర్రిపూడి మండలాలకు చెందిన కార్యకర్తలు, సభ్యులు అధిక సంఖ్యలో హాజరై ధర్నాను జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వి.జనార్ధన్‌రెడ్డి, డి.శ్రీను, రాష్ట్ర కార్యదర్శి విజయ సారధి,జిల్లా ప్రధాన కార్యదర్శి బి.శేషారావు, ఖాదర్ భాషా తదితరులు పాల్గొంటారని తెలిపారు.

## ప్రాధమిక ఆరోగ్య కేంద్రానికి బల్లలు, బీరువా సహాయం



**వేటపాలెం, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త**

వేటపాలెం ప్రాధమిక ఆరోగ్య కేంద్రానికి పట్టభద్రులసంఘంఆధ్వర్యంలో పేషెంట్స్ కూర్చోవటానికి అనుకూలమైనటు వంటి బల్లలుమూడు,మెడిసిన్స్ జాగ్రత్త చేయుటకు అవసరమైన బీరువాను నిమిత్తం రూ.23,100లు చెక్కను ఆరోగ్య కేంద్రం సూపర్‌వైజర్ జాష్టి సుధాకర్, ఓయెస్ అబ్రహంలకు చెక్కు అందజేశారు. సంఘ అధ్యక్షులు పత్తి వెంకట సుబ్బారావు మాట్లాడుతూ ప్రాధమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ స్వాతికిరణం అభ్యర్ధన మేరకు ఈ చెక్కును అందజేయడం జరిగిందని, బలహీన వర్గాల ప్రజలు నివసించే ఈ ప్రాంత ఆరోగ్య ప్రాధమిక ఆరోగ్య కేంద్రానికి వసతులు నిమిత్తం సామాగ్రి అందజేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో సంఘ సభ్యులు రామకృష్ణ, రంగనాత గుప్తా, సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

## రిటైర్డ్ ఇస్రో సైంటిస్టులకు సత్కారం



**వేటపాలెం, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త**

శ్రీహరికోటలోని ఇస్రోలో పని చేసే పదవీ విరమణ చేసిన శాస్త్రవేత్తలకు కలాం మురళి స్పేస్ ఎడ్యుకేషనల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. రిటైర్డ్ గ్రూపు డైరక్టర్ పీజేసీ రెడ్డి, విశ్రాంత సైంటిస్ట్ డాక్టర్ ఏ.రామలింగేశ్వరరావులను ట్రస్టు చైర్మన్, విశ్రాంత అంతరిక్ష శాస్త్రవేత్త డాక్టర్ అందె మురళి వరప్రసాద్ చేతుల మీదుగా శాలువా, మెడల్‌తో సత్కరించారు. ఈ సందర్భంగా వారు చేస్తున్న కృషిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు ఉపాధ్యక్షులు బట్ట మోహన్‌రావు, బండ్ల బాపయ్య, విద్యా సంస్థల కమిటీ అధ్యక్షులు బండ్ల అంకయ్య, ఉపాధ్యక్షులు ఏకాంబరేశ్వరబాబు, కార్యదర్శి సీహెచ్ వాసుదేవరావు, మాజీ కార్యదర్శి గొల్లపూడి సీతారాం, మురళీకృష్ణ, సత్రం మల్లేశ్వరరావు, గుత్తి హేరంభరావు, కొత్త శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ వర్కర్స్ రిలే దీక్షల్లో

**జిల్లా సీఐటీయు అధ్యక్షులు బాబురావు**



**వేటపాలెం, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త**

మండల సీఐటీయు ఆధ్వర్యంలో వేటపాలెం అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నేతృత్వంలో బుధవారం వేతనాలు పెంపుదల ఇతర సమస్యల పరిష్కారం కోసం రెండో రోజున ప్రాజెక్టు ఆఫీసు వద్ద నిరాహార దీక్షలు నిర్వహించారు. సీఐటీయు జిల్లా నాయకులు ఎన్.బాబురావు దీక్షలో కూర్చున్న వారికి పూలమాల అందజేసి దీక్షను ప్రారంభించి, మాట్లాడుతూ సరైన తిండి లేక అనారోగ్యానికి గురై పిల్లలు ఎత్తుకు తగ్గ బరువు లేక ఏటా 15 లక్షల మంది అనారోగ్యానికి గురై చనిపోతున్నారు.ఈ పరిస్థితుల్లో ఐసీడీఎస్‌కు నిధులు కేటాయించాల్సిన బాధ్యత కేంద్రం మీద ఉందన్నారు. అంగన్‌వాడీల చేత వెట్టిచాకిరి చేయించుకుని నామమాత్రపు వేతనాలతో ఆకలి బాధలకు గురి చేస్తున్నారు. కార్మికులుగా గుర్తించాలని, భారత కార్మిక మహాసభ సిఫార్సు చేసిన జీతం రూ.26వేలు ఇవ్వాలని, సంక్షేమ పథకాలు, సుప్రీం తీర్పు ప్రకారం గ్రాడ్యూటీ అమలు చేయాలని, మే నెల అంతా వేసవి సెలవులు ఇవ్వాలని, వేతనంతో కూడిన మెడికల్ లీవ్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ డిమాండ్ల పరిష్కారం కోసం అంగన్‌వాడీలు చేసే పోరాటానికి సీఐటీయు సంఘాలన్నీ మద్దతు తెలియజేస్తున్నాయని ఆయన అన్నారు. ఈ దీక్షలకు సీఐటీయు జిల్లా అధ్యక్షులు ఎం.వసంతరావు, వేటపాలెం ప్రాజెక్టు కార్యదర్శి ఏ.బ్యూలా కుమారి, జి.సుజీవన, జే.జ్యోతి, బి.అనిత, పద్మావతి, దీక్షలో పాల్గొన్న వారికి దండలు వేశారు. ఈ దీక్షలో బి.నాగ ప్రమీల, కే.లక్ష్మీ, వై.సీతమ్మ, సుభాషిని, శ్రీదేవి, నిర్మలత, పార్వతి, దేవి, ప్రియాంక, భూలక్ష్మీ, జ్యోతి, గాయత్రిలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి మద్దతుగా సీఐటీయు వేటపాలెం మండల కన్వీనర్ అయ్యపురెడ్డి, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి జి.ఇమ్మానియేలు,పంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల కార్యదర్శి బ్రహ్మయ్య మద్దతు తెలియజేశారు.

## ఆదర్శ పాఠశాలలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

**రాచర్ల, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త**

మండల కేంద్రమైన రాచర్ల ఆదర్శ పాఠశాలలో (మోడల్ స్కూల్)6వ తరగతి ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ పోలా మురళి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఓసి, బిసి కులాలకు చెందిన విద్యార్థులు 01-09-2014 నుండి 31-08-2016 మధ్య జన్మించి ఉండాలని ఎస్సీ, ఎస్టీ కులాలకు చెందిన విద్యార్థులు 01-09-2012 నుండి 31-08-2016 మధ్య జన్మించి ఉండాలని, 2024-2025, 2025-2026 విద్యా సంవత్సరంలో రెగ్యులర్‌గా చదివి ఉండాలన్నారు. 5వ తరగతి చదువుతున్న విద్యార్థులు మాత్రమే ఈ ప్రవేశాలకు అర్హులని తెలిపారు. ఆసక్తిగల విద్యార్థులు మార్చి 31వ తేదీలోపు ఆన్‌లైన్ దరఖాస్తు చేసుకోవాలన్నారు. బిసి,ఓసీ విద్యార్థులకు రూ.200లు, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు రూ.125లు చెల్లించి దరఖాస్తు చేసుకోవాలని, ప్రవేశ పరీక్షలో అర్హత సాధించిన విద్యార్థులను ప్రతిభ ఆధారంగా పాఠశాలలో చేర్చుకోవడం జరుగుతుందన్నారు. వివరాలకు 8985054061 సెల్ నంబర్‌ను సంప్రదించాలని కోరారు.

8_8.qxd 2/26/2026 12:05 AM Page 1



## జీసీ అండ్ వైపీఎన్ డిగ్రీ కళాశాలలో ప్రశాంతంగా బీఈడీ పరీక్షల ప్రారంభం

### - 597 మందికి గాను 568 మంది హాజరు




**కనిగిరి, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త**
కనిగిరి పట్టణంలోని జీసీ అండ్ వైపీఎన్ డిగ్రీ కళాశాలలో బీఈడీ తొలిసెమిస్టర్ పరీక్షలు బుధవారంప్రశాంత వాతావరణంలో ప్రారంభమయ్యాయి. పట్టణంలోని కలాం,ఏబీఆర్,ఆల్ఫా, ఆంధ్ర కేసరి,శ్రీ బాలాజీ కళాశాలలో బీఈడీ చదువుతున్న విద్యార్థినీ, విద్యార్థులకు ఈ కళాశాలను పరీక్షా కేంద్రంగా అధికారులు కేటాయించారు. మొత్తం 597 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కావాల్సి ఉండగా, 568 మంది మాత్రమే హాజరయ్యారు. తొలి రోజున 29 మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు అధికారులు వెల్లడించారు.పరీక్షలకు చీఫ్ సూపరింటెండెంట్‌గా ఆర్.మస్తానమ్మ,అబ్జర్వర్‌గా సాకం కాశిరెడ్డి విధులు నిర్వహించారు. మొదటి రోజు పరీక్షలు ఎటువంటి అంతరాయం లేకుండా ప్రశాంతంగా సాగినట్లు వారు తెలిపారు.పరీక్షా కేంద్రంలో విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలు కల్పించడంతో పాటు పరీక్షా నియమావళిని ఖచ్చితంగా అమలు చేసినట్లు అధికారులు పేర్కొన్నారు.

## విద్యార్థినుల చదువుకు అండగా శ్రీసత్యసాయి సేవా సమితి

### - 142 మంది బాలికోన్నత విద్యార్థినీలకు అల్పాహారం పంపిణీ



**కనిగిరి, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త**
కనిగిరి పట్టణంలోని పీఎంశ్రీ జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో శ్రీ సత్యసాయి సేవా సమితి చేపడుతున్న సేవా కార్యక్రమాలు ప్రశంసనీయమని ప్రధానోపాధ్యాయురాలు కలవ విజయలక్ష్మి పేర్కొన్నారు. సమితి సభ్యుల సహకారంతో సాయంత్రం స్టడీ అవర్స్‌లో పాల్గొంటున్న 142 మంది పదవ తరగతి విద్యార్థినీలకు అల్పాహారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు విజయలక్ష్మి మాట్లాడుతూ పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు పూర్తయ్యే వరకు విద్యార్థినీలకు ప్రతి రోజు అల్పాహారం అందజేస్తున్నట్లు తెలిపారు. సాయంత్రం వేళ అల్పాహారం అందించడం వల్ల విద్యార్థినీలు అలసటకు గురి కాకుండా ఉత్సాహంగా చదువుకోవడానికి, చదువుపై ఏకాగ్రత పెంపొందించుకోవడానికి దోహదపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సేవా సమితి సభ్యులు వాడకట్టు కోటేశ్వరరావు, సత్యనారాయణ, బిక్షమయ్య, సంజీవయ్య, వెంకటేశ్వర్లు, వాణి, కౌసల్య, కోటేశ్వరరావు, దనమ్మ, బాల వెంకటేశ్వర్లు, సతీష్ తదితరులు పాల్గొన్నారు. అలాగే పాఠశాల ఉపాధ్యాయులు లక్ష్మి, మాధురి, యశోద, నాగమణి, లక్ష్మి కుమారి, పద్మలత, రమాదేవి పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే కదిరి



**కనిగిరి, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త**
కనిగిరి పట్టణానికి చెందిన ప్రగతి విద్యాలయం అధినేత కొప్పోలు ప్రాకర్ కుమారుడు సందీప్, సుష్మల వివాహ వేడుక బుధవారం కనిగిరిలోని పవిత్ర ఫంక్షన్ హాల్‌లో జరిగింది. ఈ వివాహ వేడుకలో కనిగిరి మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ పీడీసీసీ బ్యాంకు చైర్మన్ వైఎం ప్రసాద్‌రెడ్డి, కదిరి రమణయ్య, మాజీ ఎంపీటీసీ షేక్ జిలాని, మాజీ కౌన్సిలర్ షేక్ ఫయాజ్, మాజీ ఏఎంసీ వైస్ చైర్మన్ ఐవీ నారాయణ, కోవిలంపాడు సర్పంచ్ షేక్ బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

## ‘జయహో చంద్రన్న- సాహో వెలుగొండ’కు

### భారీగా తరలి వెళ్లిన తెలుగు తమ్ముళ్లు

### - ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాలతో కార్యకర్తల్లో ఉత్సాహం




**కనిగిరి, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త**
జయహో చంద్రన్న-సాహో వెలుగొండ కార్యక్రమం సందర్భంగా మార్కాపురం జిల్లాకు కనిగిరి పట్టణం నుంచి తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీగా తరలి వెళ్లారు. ఎమ్మెల్యేడాక్టర్ ముక్కుఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాల మేరకు కనిగిరి పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు షేక్ ఫిరోజ్, కనిగిరి రూరల్ అధ్యక్షుడు కొండాకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో భారీగా తరలివెళ్లారు. మార్కాపురం జిల్లా ఏర్పాటు చేసి తొలి సారిగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు విచ్చేస్తున్న సందర్భంగా, వెలుగొండ ప్రాజెక్టు సాధనలో కీలక పాత్ర పోషించిన పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడుకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, కార్యక్రమాన్ని విజయవంతం చేయాలనే లక్ష్యంతో నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా బయలుదేరారు. జయహో వెలుగొండ-జయహో చంద్రన్న, జై ఉగ్రన్న, జైజై తెలుగుదేశం అంటూ నినాదాలు చేస్తూ వేల సంఖ్యలో బస్సులు, కార్లు, ద్విచక్ర వాహనాల్లో భారీగా తరలి వెళ్లడం గమనార్హం. కార్యక్రమ స్థలానికి వెళ్లే మార్గమంతా పార్టీ జెండాలు, నినాదాలతో ఉత్సాహభరిత వాతావరణం నెలకొంది. కార్యక్రమంలో తెలుగు యువత అధ్యక్షుడు అచ్చాల రవి, నాగార్జున యాదవ్, పిల్లి కిరణ్ కుమార్‌రెడ్డి, మాజీ కౌన్సిలర్ బుల్లా బాల బాబు, క్లస్టర్ ఇన్‌చార్జి షేక్ అహ్మద్, గుడిపాటి ఖాదర్,ఉండేల శ్రీనివాస్‌రెడ్డి, పెన్నా వెంకటేశ్వర్లు, ఇతర తెలుగుదేశం పార్టీ నాయకులు కేఎస్ఎస్ కుటుంబ సభ్యులు, వార్డు అధ్యక్షులు, గ్రామ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ప్రతి రైతు ఈ పంట నమోదు చేయించుకోవాలి



**ముండ్లమూరు, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త**
ముండ్లమూరు మండలంలోని ఉమా మహేశ్వరపురం, నాయుడుపాలెం గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి తిరుమలరావు మాట్లాడుతూ ప్రతి రబీ సీజన్ 2025-26లో వేసిన ప్రతి పంటను పంట నమోదు(ఈక్రాప్ బుకింగ్) చేసుకోవాలన్నారు. రబీ -2025-26 సీజన్లో సాగు చేసిన ప్రతి పంటలను ఈ పంట నమోదు చేయాలని చెప్పారు. ఈ పంట నమోదు ఉన్న రైతులకు రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వం అందించే పథకాలకు అర్హులవుతారని చెప్పారు. మండలంలోని ప్రతి రైతు ఏపీఏఐఎంఎస్ మొబైల్ యాప్ డౌన్లోడ్ చేయించాలన్నారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి కీర్తి,గ్రామవ్యవసాయ సహాయకురాలు శ్రీదేవి, గ్రామ ఉద్యానవన సహాయకురాలు ఆఫ్రిన్, ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## పండుగ వాతావరణంలో జనసేన సభ్యత్వం చేయాలి

### - ప్రకాశం జిల్లా ఫోగ్రాం కమిటీ సభ్యులు పసుపులేటి చిరంజీవి



**దర్శి, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త**
నేడు మొదలయ్యే జనసేన ఉద్యమ సభ్యత్వ నమోదు కార్యక్రమం పండుగ వాతావరణంలో ప్రజలతో మమేకమై, పార్టీ పోరాడటానికి బలం చేకూర్చేలా కొత్తవారిని ప్రభావితం చేస్తూ నవతరంలో ప్రేరణ కలిగించి పార్టీలోకి ఆహ్వానిస్తూ సాధక్‌లు సభ్యత్వాలు చేయిస్తూ ముందుకు తీసుకెళ్లి విజయవంతం చేయాలని కోరుకుంటున్నాను. అధినేత పవన్ కళ్యాణ్ ఆశయాలతో సభ్యత్వ నమోదు ఉద్యమంలో ప్రతి జనసైనికుడు బాధ్యతగా పాల్గొనాలి, క్షేత్ర స్థాయి నుంచి బలాన్ని పెంచాలి, గతంలో కన్నా సభ్యత్వాలు ఈసారి రెట్టింపు చేసే విధంగా ఆ లక్ష్యంతో పని చేయాలని జనసేన పార్టీ బలోపేతం, మనందరి బాధ్యత అని జనసేన శ్రేణులకు పసుపులేటి చిరంజీవి పిలుపునిచ్చారు.

## సీఎం చంద్రబాబును కలిసిన

### డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ, డాక్టర్ లలిత్ సాగర్



**దర్శి, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త**
వెలిగొండ ప్రాజెక్టు ఫీడర్ కెనాల్ లైనింగ్ పనులకు శంకుస్థాపన కార్యక్రమానికి విచ్చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడును దర్శి టీడీపీ ఇన్‌చార్జి గొట్టిపాటి లక్ష్మీ, డాక్టర్ కడియాల లలిత్‌సాగర్‌లు బుధవారం మర్యాద పూర్వకంగా కలిసిపుష్పాన్ని అందజేసి ఘన స్వాగతం పలికారు.

## సీఈటీ -2026 పరీక్ష తేదీలు ఖరారు

**దర్శి, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త**
డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గురుకుల పాఠశాలలు, కళాశాలలు, జేఈఈ నీట్ కోచింగ్ సెంటర్లలో ప్రవేశం కొరకు ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయ సంస్థ తాడేపల్లి వారు ప్రవేశ పరీక్ష బీఆర్ఏజీ సీఈటీ -2026 తేదీలను ఖరారు చేయడం జరిగింది. ప్రవేశ పరీక్షలలో భాగంగా 1వ తేదీ ఆదివారం ఉదయం 9.30గంటల నుండి 11గంటల వరకు 5వ తరగతి ప్రవేశ పరీక్షను, జూనియర్ ఇంటర్ జనరల్ ప్రవేశ పరీక్షను అదే రోజు మధ్యాహ్నం 12గంటల నుండి 1.30గంటల వరకు, జూనియర్ ఇంటర్, ఐఐటీ, నీట్ ప్రవేశ పరీక్షను ఆదివారం సాయంత్రం 3గంటల నుండి 4.30గంటల వరకు నిర్వహిస్తారు. అలాగే 6,7వ తరగతులలో మిగిలిపోయిన సీట్ల భర్తీ కొరకు 2వ తేదీ జరగాల్సిన ప్రవేశ పరీక్షను 8వ తేదీన ఆదివారం ఉదయం 10గంటల నుండి 11.30గంటల వరకు అదే రోజు మధ్యాహ్నం 2గంటల నుండి 3.30గంటల వరకు, 8,9,10వ తరగతులలో మిగిలిన సీట్ల భర్తీ కొరకు ప్రవేశ పరీక్షను నిర్వహించనున్నారని దర్శి గురుకుల పాఠశాల, కళాశాల ప్రిన్సిపాల్ ఎన్.మీరాసాహెబ్ ఒక ప్రకటనలో తెలిపారు. పూర్తి వివరాల కొరకు 9441630392 నంబరును సంప్రదించాలన్నారు.

## వంద మంది ముస్లిం ఉపవాస దీక్షదారులకు అల్పాహారం అందజేత



**కురిచేడు, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త**
రంజాన్ సందర్భంగా ఉపవాసం చేపట్టిన వంద మంది ముస్లిం సోదరులకు గంగవరం సర్పంచ్ బుధవారం నాడు అల్పాహారాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంజాన్ నెలలో ఉపవాసం చేయడం ఎంతో కఠినమైన దీక్ష అని, భక్తిశ్రద్ధలతో ఉపవాసాలు చేపట్టిన వారికి అల్పాహారాన్ని అందించడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు వైకాపా నాయకులు పాల్గొన్నారు.

## ఏటీఆర్ కళ్యాణ మండపంలో వైభవంగా సుప్రజ - హేమంత్ వివాహం

### - నూతన వధూవరులను ఆశీర్వదించిన దద్దాల నారాయణ యాదవ్



**కనిగిరి, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త**
కనిగిరి పట్టణంలోని ఏటీఆర్ కళ్యాణ మండపంలో భైరపు కృష్ణ- విశ్వేశ్వరి దంపతుల కుమార్తె సుప్రజ, హేమంత్ కుమార్ వివాహ మహోత్సవం ఘనంగా జరిగింది. కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, ప్రజా ప్రతినిధులు సమక్షంలో వివాహ వేడుక ఆనందోత్సాహాలతో నిర్వహించారు. ఈ వేడుకలో కనిగిరి నియోజకవర్గం వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జి దద్దాల నారాయణ యాదవ్ పాల్గొని నూతన వదూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. వారి దాంపత్య జీవితం ఆనందమయంగా సుఖశాంతులతో నిండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు కదిరి బాబురావుతో పాటు షేక్ అబ్దుల్ గఫార్, మడతల కస్తూరిరెడ్డి, పులి శాంతి, సూరసాని మోహన్‌రెడ్డి, కటికల వెంకటరత్నం, సూరసాని నరసారెడ్డి, కదిరి రమణయ్య, సిరుప గోవర్ధన్‌రెడ్డి, మారంరెడ్డి రవీంద్రారెడ్డి, షేక్ ఖాదర్ భాషా, బొట్టు శ్రీను, తానిగుండాల తిరుపతిరెడ్డి, బలసాని యోహోషువ, తదితరులు పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు.

## జాతీయ లోక్ అదాలత్‌ను విజయవంతం చేయాలి

### - జడ్జి బి.రూపశ్రీ

**కనిగిరి, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త**
మార్చి 14న నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమంలో భాగంగా బుధవారం కనిగిరి కోర్టు ఆవరణలో కనిగిరి కోర్టు పరిదిలో ఉన్న న్యాయవాదులతో పాటు బ్యాంకు ఉద్యోగులకు, మున్సిపాలిటీ అధికారులకు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో కనిగిరి మండల న్యాయ సేవాధికార సంస్థచైర్మన్, జూనియర్ సివిల్ జడ్జి బి.రూపశ్రీ మాట్లాడుతూ రాజీ మార్గమే రాజమార్గమని అన్నారు. కక్షిదారులు రాజీ మార్గం ద్వారా కేసులు పరిష్కరించుకొనేటట్లు చూడాలని సూచించారు. వాది , ప్రతివాదులకు లోక్ అదాలత్‌పై అవగాహన కలిగించి ఈ జాతీయ లోక్ అదాలత్‌ను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకొని సివిల్,క్రిమినల్, భరణం, బ్యాంకుకు సంబంధించిన కేసులను పరిష్కరించుకొనే విధంగా అందరూ కృషి చేయాలని అన్నారు. కార్యక్రమంలో కోర్టు పరిధిలోని న్యాయవాదులు, బ్యాంకు ఉద్యోగులు, మున్సిపాలిటీ అధికారులు పాల్గొన్నారు.



## పీఎంశ్రీ ఏపీ మోడల్ స్కూల్‌లో

### 6 వ తరగతి ప్రవేశాలకు నోటిఫికేషన్ విడుదల

**ముండ్లమూరు, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఆదర్శ పాటశాలలో 2026-27 విద్యా సంవత్సరానికి 6వ తరగతి ప్రవేశాల కోసం రాష్ట్ర వ్యాప్తంగా నోటిఫికేషన్ విడుదలైనట్లు ముండ్లమూరు ఏపీ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ కల్లూరి పూర్ణచన్ద్రరావు తెలిపారు. ఏప్రిల్ 12న ఉదయం 10గంటల నుండి మధ్యాహ్నం 12గంటల వరకు ప్రవేశ పరీక్ష నిర్వహించబడుతుందని తెలిపారు. సంబంధిత మండలాల్లో ఉన్న ఆదర్శ పాఠశాలలోనే పరీక్ష న్విహించబడుతుందని అన్నారు. అభ్యర్థులు ఈనెల మార్చి 31వ తేదీ లోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని, నెట్ బ్యాంకింగ్, క్రెడిట్, డేబిట్ కార్డు ద్వారా పరీక్ష రుసుము చెల్లించిన తరువాత జనరల్ నెంబర్ పొందిన తరువాత అధికారిక వెబ్‌సైట్‌లో దరఖాస్తు నమోదు చేసుకోవాలన్నారు. ఓసీ,బీసీ రుసుము రూ.200, ఎస్సీ,ఎస్టీ రూ.125లు అని తెలియజేశారు.

## మణికేశ్వరంలో సెనగ కొనుగోలు కేంద్రం ప్రారంభం




**అద్దంకి ,ఫిబ్రవరి 25,ప్రభాతవార్త**
మండలంలోని మణికేశ్వరం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం కేంద్రంలో, బుధవారం శనగ కొనుగోలు కేంద్రాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా పీఏసీఎస్ ఛైర్మన్ బ్రహ్మానందం మాట్లాడుతూ ప్రభుత్వం శనగలకు క్వింటాకు రూ.5,875/ మద్దతు ధరను నిర్ణయించిందని,రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.శనగ రైతులు దళారులకు అమ్మి నష్టపోకుండా, ప్రభుత్వ నిబంధనల ప్రకారం నాణ్యమైన పంటను నేరుగా కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి గిట్టుబాటు ధర పొందాలని సూచించారు. రైతులు నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా తేమ శాతం ఉండే విధంగా ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు.ఈ కార్యక్రమంలో,త్రిసభ్య కమిటీ సభ్యులు షేక్ బడావలి, నియోజకవర్గ ఐటీడీపీ అధ్యక్షుడు షేక్ కరిముల్లా, వ్యవసాయ శాఖ సహాయకులు సాయి, పీఏసీఎస్ సిబ్బంది, స్థానిక రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రసన్నాంజనేయస్వామికి గ్రైండర్, ఎలక్ట్రికల్ మిషన్ బహుకరణ



**అద్దంకి ,ఫిబ్రవరి 25,ప్రభాతవార్త**
సింగరకొండలోని శ్రీప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానంలో బుధవారం స్వామివారి నిత్య అన్నదాన పథకానికి ఉపయోగపడే విధంగా ఒక గ్రైండర్, మజ్జిగ తయారు చేసే ఎలక్ట్రికల్ మిషన్ దేవస్థానానికి అందజేశారు. కారంపొడి, దోశ పిండి,ఇడ్లీ పిండి ,చట్నీలకి తయారు చేయించడానికి ఉపయోగపడే గ్రైండర్ దేవస్థానానికి అందజేశారు. అభ్యుదయ నగర్ వాస్తవ్యులు కడియాల శ్రీలేఖ అన్నదాన సత్రానికి అందజేసినారు. దీని విలువ రు.18500.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్ మదమంచి తిమ్మనాయుడు, దేవస్థాన పాలక మండలి అధ్యక్షులు చుండూరి మురళీ సుధాకర్‌రావు, సభ్యులు గొర్రె పాటి పద్మజ నిత్యాన్నదాన పథకం తయారీదారులు భూలక్ష్మి, కొల్లిపర శ్రీనివాసరావు,సురేష తదితరులు పాల్గొన్నారు.

## వివాహానికి హాజరైన చింతలపూడి



**అద్దంకి ,ఫిబ్రవరి 25,ప్రభాతవార్త**
అద్దంకి నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త డాక్టర్ చింతలపూడి అశోక్‌కుమార్ బుధవారం అద్దంకి పట్టణంలో 5వ వార్డులోని రాజీవ్‌కాలనీ ముగ్గుపాపారావు కుమారుని వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో అద్దంకి పట్టణ వైఎస్ ఆర్సీపీ అధ్యక్షుడు కాకాని రాధాకృష్ణమూర్తి,మోటుపల్లి శివరామకృష్ణ ప్రసాద్,ఫణి,భాస్కర్,స్థానిక వైఎస్ఆర్సీపీ నాయకులు పాల్గొన్నారు.

## శనగల విక్రయానికి పంట నమోదు తప్పనిసరి

### - ఎం,ఏ.ఓ.ఎస్, రామ మోహనరెడ్డి

**కొరిసపాడు, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త**
మండలంలోని గ్రామాలలో సెనగ పంట సాగు చేసిన రైతులందరూ ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకు తాము పండించిన శనగలను అమ్ముకోవడానికి పంట నమోదు తప్పనిసరి అని ఎం ఏ ఓ ఎస్ రామ మోహన్ రెడ్డి ఒక ప్రకటనలో తెలియజేశారు. రైతులందరూ రైతు సేవా సిబ్బంది సంప్రదించి ఈ కేవైసీ చేయించుకోవాలన్నారు. ఈ కేవైసీ పూర్తి చేసుకున్న తర్వాత మార్క్ ఫెడ్ ద్వారా శనగల అమ్ముకో దలచిన రైతులు సీఎం యాప్ లో కూడా తప్పనిసరిగా తమ వివరాలు నమోదు చేసుకోవాలన్నారు. కనుక మండలంలోని గ్రామాల రైతులందరూ గురువారం నుంచి రైతు సేవా సిబ్బందిని సంప్రదించి తమ శనగ పంట వివరాలను నమోదు చేసుకోవాలన్నారు. ప్రభుత్వ మద్దతు ధర ఒక క్వింటా 5 875 రూపాయలుగా ఉందన్నారు. నమోదు చేసుకున్న రైతులకు మార్క్‌ఫెడ్ నుంచి వారికి కేటాయించిన కేంద్రాలలో సెనగలు అమ్ముకునేటందుకు షెడ్యూల్ వివరాలు వారి మొబైల్ ఫోనుకు మెసేజ్ ద్వారా అందుతాయి అన్నారు. కనుక మండలంలో శనగ పంట సాగు చేసిన రైతులందరూ ఈ అవకాశాన్ని వినియోగించ కో వలసినదిగా ఆయన కోరారు.

## నేడు శ్రీ లక్ష్మీనరసింహాస్వామి హుండీ లెక్కింపు

**అద్దంకి ,ఫిబ్రవరి 25,ప్రభాతవార్త**
సింగరకొండ గ్రామంలో వేం చేసి వున్న శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానంలో గురువారం ఉదయం 10 గంటల హుండీ లెక్కింపు కార్యక్రమం నిర్వహించనున్నట్లు,ఆసక్తి కలిగిన వారు పాల్గొనవచ్చునని కార్యనిర్వహణాధికారి తెలిపారు.అనంతరం చైర్మన్,ధర్మకర్తల మండలి, కార్యనిర్వాణాధికారితో మీడియా సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు.

## ఘనంగా జరగనున్న శ్రీ కళ్యాణ వెంకటేశ్వరస్వామి ద్వితీయ వార్షికోత్సవ బ్రహ్మోత్సవ వేడుకలు



**సంతనూతలపాడు, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త**
సంతనూతలపాడులో శ్రీదేవి భూదేవి సమేత శ్రీ కళ్యాణ వెంకటేశ్వరస్వామి వారి ద్వితీయ వార్షికోత్సవ బ్రహ్మోత్సవ వేడుకలు ఈనెల 27వ తేదీ నుండి ఆర్చి 2వ తేదీ వరకు ఘనంగా జరగనున్నాయి. మార్చి 1వ తేదీన అనగా ఆదివారం నాడు శ్రీదేవి భూదేవి సమేత శ్రీనివాస కళ్యాణ మహోత్సవం జరగనుంది. శ్రీ కళ్యాణ మహోత్సవానికి ఉభయ దాతలుగా అనువాలశెట్టి చెంచురత్నం,కమల కుమారి కుటుంబీకులు వ్యవహారిస్తున్నారు. మార్చి 1వ తేదీన ఆదివారం నాడు కళ్యాణ మహోత్సవంలో భాగంగా వేలాది మందికి భారీ ఎత్తున అన్నదాన వేడుకలను నిర్వహిస్తున్నారు. వేద పండితులు గుంటూరుకు చెందిన నల్లూరి జగదీష్ కుమారాచార్యులు బృందం ఆధ్వర్యంలో ఈ బ్రహ్మోత్సవాలు ఘనంగా జరగనున్నాయి. శ్రీ కళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయ అర్చకులు పరాంకుశం అజయ్ బాబు చార్యులు, పి.వెంకట కృష్ణ వీర ప్రసాద్‌చార్యులు తదితరులు ఆధ్వర్యంలో స్వామివార్లకు ప్రత్యేక పూజలు న్విహిస్తున్నారు. శ్రీదేవి భూదేవి సమేత శ్రీ కళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయ కమిటీ ద్వితీయ వార్షికోత్సవ బ్రహ్మోత్సవ వేడుకలు సంతనూతలపాడు కేంద్రంలో ఈనెల 27న శుక్రవారం నుండి ఘనంగా ప్రారంభం కానున్నాయి.నాలుగు రోజులు పాటు సంతనూతలపాడు కేంద్రంలో శ్రీ వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు వైభవంగా జరిగేందుకు ఆలయ అభివృద్ది కమిటీ కృషి చేస్తున్నారు. మార్చి 2వ తేదీతో ఈ బ్రహ్మోత్సవం వేడుకలు ముగియనున్నాయి. ఈనెల 27వ తేదీ నుండి మార్చి 2వ తేదీ వరకు బ్రహ్మోత్సవాల్లో భాగంగా మండల కేంద్రమైన సంతనూతలపాడులో ఒక పండుగ వాతావరణం నెలకొంది.పలు కేంద్రాల నుండి ఈ బ్రహ్మోత్సవాలకు భక్తులు విశేషంగా హాజరవుతారు.

